

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 292 గురువారం 22 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

‘రప్పా రప్పా’ అంటూ రౌడీయిజం చేస్తే

సహించం



- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి



అమరావతి

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన ‘పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ - మిగతా3లో


ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్ని కల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కా లికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి. రాష్ట్రం లో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామి నేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకు న్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల - మిగతా3లో



డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

- 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం
- దిల్లీలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి
- రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపు

రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

- సీఎం చంద్రబాబు వార్నింగ్
- తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని సీఎం హెచ్చరించారు.
- జనసేన, బీజేపీ నేతలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలి
- క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలి
- మిత్రపక్షాల అధికారిక అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కూడా రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలి




అమరావతి

పట్టణ స్థానిక సంస్థల నామినేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును వైఎస్సార్సీపీ వక్రీకరిస్తోందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయం కోసం తప్పు దోవ పట్టిస్తోందని ఆరోపించారు. జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్ల వల్ల అభివృద్ధి, సంక్షేమానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. తాము అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే, జగన్ మాత్రం ఏ ప్రాంతంలో రౌడీలను దించాలనే విధ్వంసరచన చేస్తున్నారన్నారు. స్థానిక పోరుకు ప్రచారాన్ని ఉద్ధృతం - మిగతా3లో

వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం

- ఈనెల 26న కేఆర్ఎంబీ సమావేశం
- ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశం
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించి వచ్చే వారంలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు సమావేశం కానున్నాయి.



హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల నీటి అంశాలకు సంబంధించి వచ్చే వారం రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. కృష్ణ జలాల్లో రెండు రాష్ట్రాల వాటాకు సంబం ధించి ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు, పోలవరం, టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు సహా ఇతర అంశాలు - మిగతా3లో

దిల్లీలో మళ్లీ వాయు కాలుష్యం



- అమల్లోకి వచ్చిన గ్రాఫ్ స్టేజ్1 ఆంక్షలు
- కాలుష్య నియంత్రణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు
- దిల్లీ-ఎన్‌సీఆర్ అంతటా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) తొలి దశ అమలు చేశారు.



ఆందోళనలు హింసకు దారితీస్తాయి

- సీజేపీ నేతల కేసు విచారణలో ఫ్రాన్స్ అల్లర్లను ప్రస్తావించిన హైకోర్టు
- దిల్లీ హైకోర్టులో సౌరవ్ దాస్, ఆశు తోష్ రాంకాకు ఊరట లభించలేదు
- ప్రత్యామ్నాయ న్యాయ మార్గాన్ని ఆశ్రయించాలని హైకోర్టు సూచించింది.

రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

-మొదటిపేజీ తరువాయి

చేయాలన్న చంద్రబాబు, రెబల్స్‌గా నిలిచిన వాళ్లపై సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలతో దశల వారీగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జనసేన, బీజేపీ నేతలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలని, మిత్రపక్షాల అధికారిక అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కూడా రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం లోపించకుండా ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం: టికెట్లు ఆశించి దక్కించుకోలేకపోయిన వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా రెబల్స్‌గా నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోకుంటే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. 'చెప్పాం.. చేస్తున్నాం ' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంతో పాటు వైఎస్సార్సీపీ అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని అన్నారు.

కోర్టు తీర్పులను సైతం వక్రీకరిస్తూ: రాజకీయాల్లో జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్లు ఉంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడతాయని చంద్రబాబు విమర్శించారు. తానే విధ్వంసానికి దిగుతూ, తిరిగి కోర్టులను ఆశ్రయించడం జగన్ లాంటి వారికే చెల్లుతుందని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పులను సైతం వైఎస్సార్సీపీ వక్రీకరిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని, వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తులతో రాజకీయం చేయాల్సి వస్తోందని విమర్శించారు. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే వైఎస్సార్సీపీ అధినేత బెంగళూరులో కూర్చొని విధ్వంసాలకు కుట్రలు చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఏ మున్సిపాలిటీలో ఎవరిని బరిలోకి దించాలనే దానిపై కూటమి నేతలు చర్చిస్తుంటే, ఏ ప్రాంతానికి, ఏ రాష్ట్రం నుంచి గుండాలను తీసుకురావాలనే ఆలోచనలో జగన్ ఉన్నారని విమర్శించారు. విధ్వంసాలకు పాల్పడి, వాటిని అడ్డుకునే ప్రయత్నం జరిగితే కోర్టులను ఆశ్రయించి ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వారం రోజులే గడువు ఉండటంతో మిగిలిన సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చంద్రబాబు నేతలకు సూచించారు. అన్ని మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని అన్నారు.

జగన్ వేసిన ట్రాప్‌లో చంద్రబాబు చిక్కుకున్నారా



పులివెందుల : స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే టీడీపీ, వైసీపీలు రెండూ ఒకే బాట పయనిస్తున్నాయి. అరాచకాలలో ఒకరిని మించి మరొకరు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వైఎస్ జగన్ పాలనపై విమర్శలు చేసే చంద్రబాబు నేడు జరుగుతున్న పరిస్థితులను అవతలి వారిపైకి నెట్టడం సమర్థనీయం కాదు. ఎన్నికలంటే శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు. ఇప్పుడు జరుగుతున్న, జరిగిన పరిణామాలకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా చేష్టలుడిగి చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఇంత ఉదాసీన వైఖరి కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇక ఏ ప్రభుత్వం వచ్చినా ఇవే పరిస్థితులు తలెత్తక మానవన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు కూడా చేస్తున్నారు.రాజకీయాలు చూడండి. అయితే ఇప్పుడు ఏపీలో మాత్రం అధికార పార్టీది, విపక్ష పార్టీది ఒకే దారి అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు వైసీపీ బాధిత పార్టీగా కనిపించవచ్చు. కానీ అదే తమ పాలనలో జగన్ ప్రభుత్వం అవలంబించిన చర్యలేవిటి? అని చంద్రబాబు ప్రశ్న కూడా అందరూ ఆలోచించాల్సిన విషయమే. అలాగే ఇదే విమర్శ రేపు చంద్రబాబు కూడా ఎదుర్కొనే పరిస్థితులు రావచ్చు. నాడు కుప్పం నియోజకవర్గంలో జగన్ చేసిన పని, నేడు పులివెందులలో టీడీపీ చేసింది. ఇందులో తప్పు వెతుక్కోవడానికి ఇద్దరిలోనూ వెతికినా కనిపించవు. కానీ జనం మాత్రం వీటిని గమనిస్తూనే ఉంటారన్న విషయాన్ని మాత్రం వైసీపీ, టీడీపీలు మర్చి పోకూడదు. ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించాలంటే రెండు పార్టీల అధినేతలు ఎవరికి వారే ఆత్మవిమర్శలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ, వైసీపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికారంలో ఉన్న కూటమి పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలుపు సాధించుకోవాలని సహజంగానే భావిస్తుంది. అదే సమయంలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత బలోపేతం అయితే రానున్న సాధారణ ఎన్నికలకు పుంజుకుంటామని భావన కారణంగానే ఈ రకమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నది కాదనలేని వాస్తవం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అందులో తప్పులేదు. కానీ హింసా రాజకీయాలకు స్వస్తి పలకాలి. అనుభవమున్నచంద్రబాబు కు ఇది ఎంత మాత్రం అభిలషణీయం కాదు. ఒకరకంగా జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా? అన్న అనుమానం కూడా చాలా మంది సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ నామినేషన్ల సందర్భంగానే చూశాం. ఇక జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో ఇంకెంత రగడ చూడాలో.. .దేవుడా ఏపీకి నీవే దిక్కు. అని అనుకోవడం తప్ప చేసేదేమీ లేదు

వ్యూహాలు ప్రతివ్యూహాలతో

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాచికలు పారినట్లు కనపడుతుందివైఎస్ మోహన్ రెడ్డి వ్యూహాలు ప్రతివ్యూహాలతో సర్వసన్నద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన వేస్తున్న అడుగులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉంది. దీంతో తాడిపత్రి మున్సిపాలిటీ తప్పించి అన్నింటా వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు టీడీపీ పాలనపై వ్యతిరేకత తెచ్చేందుకు, తమ పార్టీపై సానుభూతి కురిసేందుకు జగన్ వేసిన వ్యూహం సక్సెస్ అయినట్లే కనపడుతుంది. ప్రతి చోట ఖచ్చితంగా నామినేషన్లు వేయాలని, ఏకగ్రీవం జరిగితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వనని జగన్ నాడు చేసిన హెచ్చరికలను వేరే విధంగా చూసిన వారికి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతుంది. జగన్ తన ఎత్తుగడలో భాగంగానే నామినేషన్లు వేయించి అభ్యర్థులను బరిలోకి దిగితే శాంతిభద్రతలు అదుపు తప్పి టీడీపీ పాలనపై వ్యతిరేకత ఏర్పడుతుందని అంచనా నిజమవుతుంది. గత రెండు రోజులుగా జరుగుతున్న నామినేషన్ల పర్వం చూస్తేనే ఇది ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.మ్యాప్‌లు చూడండి ప్రతి సీటులోనూ పోటీకి... గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా, ఈసారి ప్రతి స్థానంలోనూ వైసీపీ అభ్యర్థిని పోటీకి నిలపాలని జగన్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా అధికార కూటమికి ఏకగ్రీవాలు చేసుకునే అవకాశం ఇవ్వకూడదని, ఒకవేళ ఏదైనా నియోజకవర్గంలో ఏకగ్రీవమైతే దానికి స్థానిక నాయకత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు పూర్తయి ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో అధికారికంగా ప్రకటించినప్పటికీ... వైఎస్ జగన్ మాత్రం ఒక అడుగు ముందే వేసి మొదటి విడతగా 27 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కూడా విడుదల చేశారు. గ్రౌండ్ రిపోర్టుల ఆధారంగా ప్రజాదరణ కలిగిన బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తూ కొత్త ఎత్తుగడలతో ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండి.. ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం లేదా పోలీస్ వ్యవస్థల నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను, అక్రమాలను తట్టుకునేందుకు వీలుగా నియోజకవర్గాల వారీగా ప్రత్యేక లీగల్ సెల్స్, మీడియా సెల్స్‌ను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అధికార దుర్వినియోగ ఘటనలు జరిగితే వాటిని రికార్డ్ చేయడానికి 'డిజిటల్ డైరీ' విధానాన్ని తీసుకువచ్చారు.ఈ స్థానిక ఎన్నికలను కేవలం ఒక పోటీలా కాకుండా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుండి తిరిగి బలోపేతం చేసుకునే ఒక ప్రక్రియగా జగన్ భావిస్తున్నారు. అందుకోసం రీజనల్ కో-ఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలు చూసి క్యాడర్ లోనూ కసి పెరుగుతుందని, అది తమకు వచ్చే సాధారణ ఎన్నికల్లో అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేశారు. అనుకున్నట్లుగానే క్యాడర్ ఏకతాటిపైకి రావడంతో జగన్ పాచిక పారినట్లయింది. అధికార కూటమి సీట్ల సర్దుబాటు పూర్తి చేసుకుని పటిష్టంగా ఉన్న నేపథ్యంలో, జగన్ ముందస్తు వ్యూహాలు మరియు ఒంటరి పోరాటం క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఓటర్లను ఆకర్షిస్తాయనే దానిపైనే ఆయన "పాచిక" సక్సెస్ ఆధారపడి ఉంటుంది. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటే అది తమకు కలసి వస్తుందని అంచనా వేస్తున్నారు జగన్.

వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం

-మొదటిపేజీ తరువాయి

బోర్డు సమావేశాల్లో ప్రస్తావనకు రానున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది.

ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశం

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి.

టెలిమెట్రీల ఏర్పాటుపై

గతంలో కృష్ణా బోర్డుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దాంతో ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం, ఇతర అభ్యంతరాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన, నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రెండు రాష్ట్రాలు ఇప్పటికే బోర్డులకు ఫిర్యాదులు చేశాయి. ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం, నిబంధనల అమలు వంటి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బోర్డు సమావేశాల్లో ఆయా ఫిర్యాదులను ప్రస్తావించి, సంబంధిత అంశాలపై స్పష్టత కోరే అవకాశం ఉంది. ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల స్థితి, బోర్డుల పరిధి, రాష్ట్రాలు పాటించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై కూడా సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నదీ జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశం కూడా సమావేశాల్లో ప్రస్తావనకు రానుంది. గతంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ అందులో కొన్ని సరిగ్గా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్తగా ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మరికొన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. దీంతో నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరగనుంది.

నిధుల అంశంపై చర్చ జరిగే అవకాశం

కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు రానున్నాయి. బోర్డులకు రెండు రాష్ట్రాల నుంచి రావాల్సిన నిధుల అంశంపై చర్చ జరగనుంది. ఈనెల 30న జరిగే గోదావరి బోర్డు సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్ అంశం కూడా ప్రస్తావకు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎగువ ప్రాంతాల్లో నీటి మట్టాలు, ముంపు ప్రభావం, సంబంధిత ప్రాంతాలపై పడే పరిణామాలపై గతంలోనే తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అథారిటీ గతంలో తెలిపింది. జీఆర్ఎంబీ సమావేశంలో ఆ అంశంపై మరోమారు చర్చ జరిగే అవకాశం ఉంది. వీటితోపాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇతర అంశాలు కూడా.. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో చర్చకు రానున్నాయి.

'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం

-మొదటిపేజీ తరువాయి

సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.



రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్



-మొదటిపేజీ తరువాయి

దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

జగన్‌ను ర్యాగింగ్ చేసిన విజయసాయి!

విజయవాడ : మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి దసరా పండుగ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి సంబంధించిన ముహూర్తాన్ని, ఆశయాలను వెల్లడిస్తూ కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా కొత్త పార్టీ ఆవిర్భవించబో తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2 పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలకడం, కులపిచ్చి, మతపిచ్చి రాజకీయాలను రూపుమాపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రప్పారప్పా ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించి, కరువు కాటకాలు, కరెంటు కోతలు లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తామని దసరా పండుగరోజు మాజీ ఎంపీ ప్రకటించారు.విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీ ప్రకటన తేదీని, ముహూర్తాన్ని ప్రకటించారు. అన్నీ పదకొండులు వచ్చేలా చూసుకున్నారు. గతంలో దసరాకే పార్టీ పెడతానని చెప్పిన ఆయన .. పార్టీ పెట్టే రోజును దసరా రోజునుప్రకటించారు. ఆ రోజును, ముహూర్తాన్ని చూస్తే ఆయన జగన్ రెడ్డిని ర్యాగింగ్ చేశారని సులువుగా అర్థమైపోతుంది. 11వ నెల 11వ తేదీన సరిగ్గా ఉదయం 11 గంటల 11 నిమిషాలకు విజయవాడలోని ఏ-కన్వెన్షన్‌లో నూతన పార్టీని ఘనంగా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించారు.గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర పరాజయం పాలై కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అప్పట్నుంచి 11 అంటే వైసీపీ నేతలు ఉలిక్కి పడుతున్నారు. విపక్ష హోదా కూడా దక్కకుండా చేసిన ఆ 11 సంఖ్య జగన్‌కు, వైఎస్సార్సీపీ శ్రేణులకు రాజకీయంగా ఒక పెద్ద పీడకలగా మారింది. అలాంటి పచ్చి పుండుపై కారం చల్లేలా.. విజయసాయిరెడ్డి తన పార్టీ ప్రకటన ముహూర్తంలో నెల, తేదీ, గంటలు, నిమిషాలు అన్నీ కలిపి వరుసగా 11:11:11:11 వచ్చేలా పక్కాగా సెట్ చేశారు. గతంలో జగన్‌కు ఆర్థిక, రాజకీయ సలహాదారుగా నిలిచి లెక్కల మాస్టారు గా పేరుగాంచిన సాయిరెడ్డి.. ఇప్పుడు అదే లెక్కలతో జగన్ ఓటమి సంఖ్యను గుర్తుచేస్తూ పబ్లిక్‌గా ట్రోల్ చేశారుకేవలం ముహూర్తంతోనే ఆగకుండా పార్టీ ఎజెండా ద్వారా కూడా జగన్ పాలనను, వైఎస్సార్సీపీ మూలాలను విజయసాయిరెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలికేలా.. రప్పరప్ప ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించేలా.. జెన్-జీ నాయకుల తయారీ ఫ్యాక్టరీగా తమ పార్టీ వస్తోందని పోస్టర్‌లో పేర్కొనడం జగన్‌ను నేరుగా టార్గెట్ చేయడమే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సొంత ప్రయోజనాలు చూసుకున్నారని, యువతను కేవలం జేజేలు కొట్టే గుంపులుగా మార్చారని దశకంఠుడి అవలక్షణాలంటూ 10 పాయింట్లతో జగన్ రాజకీయ తీరును ఉతికి ఆరేశారు. నిన్నటిదాకా తమతో ఉన్న ముఖ్య నేతే ఇలా 11 నంబర్‌తో వ్యంగ్యాస్త్రాలు సంధించడం తాడేపల్లి ప్యాలెస్‌కు మింగుడుపడటం లేదుకొన్ని రోజుల కిందట విజయసాయిరెడ్డి పార్టీ ఆవిర్భావం ప్రకటన చేయాల్సి ఉండగా.. అనారోగ్యం కారణంగా వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు. ఆయుర్వేద చికిత్స తీసుకుంటున్నానని, త్వరలోనే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేస్తానన్నారు. అయితే వైసీపీ నుంచి బెదిరింపులకు పాల్పడటంతో ఆయన వెనక్కి తగ్గారని, మరికొన్ని వర్గాల వారు విజయసాయిరెడ్డిని భయపెట్టడంతో మాజీ ఎంపీ వెనక్కి తగ్గారని ప్రచారం జరిగింది. అయితే తాను పార్టీ పెట్టడంలో వెనక్కి తగ్గేదిలేదని, తనను ఎవరూ బెదిరించలేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం కచ్చితంగా తన పోరాటం కొనసాగుతుందన్నారు.

కమల్ అమృత్ వాణి -292



సంరక్షణం జలస్యైవ భవిష్యస్య చ రక్షణమ్।
బిందుబిందుసమాయోగాత్ సాగరో?పి ప్రజాయతే॥
తాత్పర్యం. ప్రకృతి మనకు అందించిన ప్రతి వనరుకూ విలువ ఉంది.ముఖ్యంగా నీరు జీవజాలానికి అమూల్యమైన ఆధారం.ఒక్క నీటి బిందువును వృథా చేయకపోవడం కూడా భవిష్యత్తు తరాల పట్ల మన బాధ్యతను తెలియజేస్తుంది. చిన్నచిన్న పాదుపులు కలిసినప్పుడే గొప్ప సంపద ఏర్పడుతుంది.ఒకరి మంచి అలవాటు మరొకరికి ఆదర్శంగా నిలుస్తుంది.ఇంట్లోనూ, పాఠశాలలోనూ, సమాజంలోనూ నీటిని జాగ్రత్తగా వినియోగించే సంస్కృతిని పెంపొందించాలి.
నేటి నీటి సంరక్షణే రేపటి జీవన భద్రతకు పునాది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఇంటింటి ప్రచారంతో జోరందుకున్న పులివెందుల మున్సిపల్ ఎన్నికలు.

-టీడీపీ అభ్యర్థి గీతా కుమారి తరపున రంగంలోకి దిగిన కుటుంబ సభ్యులు.

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

మున్సిపల్ ఎన్నికల రణరంగంలో పులివెందుల పట్టణం ఉత్సాహంగా కదంతొక్కుతోంది. గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. వ్యూహాత్మక ఇంటింటి ప్రచారంతో ఓటర్ల మద్దతు కూడగట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా, పులివెందుల మున్సివల్ చైర్‌పర్సన్ స్థానానికి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభ్యర్థిని తూగుట్ల గీతా కుమారి విజయాన్ని కాంక్షిస్తూ ఆమె కుటుంబ సభ్యులు నేరుగా ప్రచార బరిలోకి దిగారు. పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో గీతా కుమారి కుమార్తె సాయి సంధ్య, తోడికోడలు కరుణా దేవి బుధవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాలనీలోని ప్రతి గడపకూ వెళ్తూ, స్థానిక ఓటర్లను కలుసుకుని వారు అండగా నిలవాలని కోరారు. పట్టణ ప్రగతి కోసం రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి, తూగుట్ల గీతా కుమారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులను అభ్యర్థించారు. అభ్యర్థి విజయం కోసం కుటుంబ సభ్యులు స్వయంగా రంగంలోకి దిగడంతో చెన్నారెడ్డి కాలనీలో ఎన్నికల సందడి మిన్నంటింది. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



.ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు

-ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్ వేసే హక్కును కల్పించాలి
-నామినేషన్లు వేయకుండా అడ్డుకున్న పోలీసులు

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 21

ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్ వేసే హక్కును కల్పించాలని పులివెందుల ఎంపీడీవో కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, రోడ్డుపై బైఠాయించి వేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా పులివెందులలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.బుధవారం పులివెందుల ఎంపీడీవో కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నాయకులు భారీ నిరసన చేపట్టారు. తుమ్మలపల్లె, నల్లపురెడ్డివల్లె, కొత్తపల్లె, ఎర్రివల్లె గ్రామాల నుంచి నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను పోలీసులు గేటు ముందే అడ్డుకున్నారు.నిబంధనల ప్రకారం నామినేషన్ వేసేందుకు అనుమతించాలని కోరినప్పటికీ అధికారులు, పోలీసులు నిరాకరించడంతో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.పోలీసుల ఏకపక్ష వైఖరికి నిరసనగా అభ్యర్థులు,నాయకులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్ వేసే హక్కును కాలరాస్తున్నారని



వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ట్రాఫిక్ సీఐగా వి.వేణుగోపాల్ బాధ్యతలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 20:



పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి.వేణుగోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆయన కర్నూలు జిల్లా దేవనకొండ అర్బన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు.ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన పులివెందుల ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా పనిచేసిన జి.ప్రసాదరావు చిత్తూరు జిల్లా కల్లూరుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వేణుగోపాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.అనంతరం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పులివెందులలో శాంతిభద్రతల పరిస్థితి దారుణం

-డీఎస్పీపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం!




పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

పులివెందులలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా దిగజారిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 33వ వార్డు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి చెందిన లారీని గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టిన ఘటన స్థలానికి చేరుకున్న ఎంపీ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.?అనంతరం ఘటన స్థలం నుండే, ఫోన్‌లో డీఎస్పీ మురళి నాయక్ తో, మాట్లాడిన ఎంపీ అవినాష్ రెడ్డి,పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే అత్యంత అధ్వానమైన పోలీసింగ్ ప్రస్తుతం పులివెందులలో నడుస్తోందని మండిపడ్డారు. అధికార కూటమి నేతలేమీ పోలీసులకు జీతాలు ఇవ్వడం లేదని,ప్రజలు కట్టే పన్నుల ద్వారానే వారికి వేతనాలు అందుతున్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారి వ్యవహరించడం సరైంది కాదన్నారు.గతంలో చికెన్ షాపులు,బైకులను దగ్ధం చేసిన ఘటనలకు సంబంధించి సీసీ కెమెరాల్లో స్పష్టమైన ఆధారాలు, వ్యక్తుల దృశ్యాలు కనిపిస్తున్నప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.వట్టవగలే వాహనాల్లో కర్రలు,రాళ్లు, రాడ్లు పెట్టుకుని స్వైరవిహారం చేస్తూ తమ పార్టీ అభ్యర్థులు,కార్యకర్తలపై దాడులకు పాల్పడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తూ దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తూ అక్రమంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు.

ఘనంగా సుంకులమ్మ పరమేశ్వరి ఆలయంలో దసరా వేడుకలు

-భక్తులకు అన్నదాన కార్యక్రమం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

పులివెందుల మండల పరిధిలోని నలుపు రెడ్డిపల్లి గ్రామంలో కొలువై ఉన్న సుంకులమ్మ పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు అత్యంత శోభాయమానంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం, శ్రీశ్రీశ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి ఆలయం ప్రాంగణం వద్ద దసరా నవరాత్రుల చివరి రోజు సందర్భంగా గ్రామస్తుల భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ విజయదశమి, పండుగను గ్రామస్తులు భక్తిపార్వశంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖశాంతులు, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు పండేలా అమ్మవారు దీవెనలు కలగాలని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే కౌన్సిలర్ అభ్యర్థి ఇంటి వద్ద బైక్‌కు నిప్పు

-ఎన్నికల నేపథ్యంలో భయభ్రాంతులకు గురిచేసేందుకే టీడీపీ వర్గీయులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం పట్టపగలే తీవ్ర ఉద్రిక్తత,చోటుచేసుకుంది.27వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీ అనురాధ నివాస ఆవరణలో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనం (టూవీలర్ బైక్)పై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారు.?బుధవారం పగటిపూటే ఒక్కసారిగా మంటలు చెలరేగడం గమనించిన కుటుంబ సభ్యులు,స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ,బైక్ తీవ్రంగా దగ్ధమైంది.?ఎన్నికల నేపథ్యంలో తమను భయభ్రాంతులకు గురిచేసేందుకే టీడీపీ వర్గీయులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని బాధితులు తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పట్టపగలే ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు దిగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ?ఈ ఘటనపై బాధితులు



పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసుకుని,పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.ఈ ఘటనతో స్థానికంగా రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.



ప్రజాసేవే కూటమి లక్ష్యం- అభివృద్ధే ధ్యేయం!





-వేముల ఎంపీటీసీ అభ్యర్థులుగా పేర్ల లక్ష్మి, పేర్ల శేషారెడ్డి నామినేషన్లు!
-వేముల గ్రామంలో టీడీపీ తరపున నామినేషన్ల దాఖలు!

వేముల కదిలించే వార్త అక్టోబర్ 21,

వేముల ఎంపీటీసీ స్థానానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ పేర్ల పార్థసారధి రెడ్డి సతీమణి పేర్ల లక్ష్మి , ఆయన సోదరుడు పేర్ల శేషారెడ్డి , బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు.,ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమల మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ప్రజాసేవే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పరిపాలన సాగిస్తున్నాడని, వేముల మండలంలో జరగబోవు ఎన్నికలలో పసుపు జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

పులివెందుల మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మోడల్ టౌన్ గా తీర్చి దిద్దుతాము





-ఇంటింటా ప్రచారంలో టిడిపి శ్రేణులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పులివెందుల మున్సిపాలిటీలో ప్రజాదరణతో పసుపు జెండా ఎగరవేస్తామని టిడిపి సీనియర్ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. బుధవారం స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ముందుగా పరమేశ్వరునికి టిడిపి నాయకులు మహిళలు కలిసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పులివెందులలో పలు ప్రాంతాలలో పర్యటిస్తూ టిడిపి చైర్పర్సన్ అభ్యర్థి గీత కుమారికి తమ విలువైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలు అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా తుగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీని గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో డబ్బులు దోచుకున్నారే తప్ప అభివృద్ధి అరకొర చేశారని, పులివెందుల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పులివెందుల పట్టణంలోని ప్రజల అవసరాలకు అనుగుణంగా సిమెంట్ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, వీధి దీపాల వంటి ప్రాథమిక మౌలిక వసతుల మెరుగుదలకు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, పులివెందుల మున్సిపాలిటీ రాష్ట్రంలోని ఒక మోడల్ టౌన్ గా తీర్చి దిద్దుతామని, స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండదండలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని గడిచిన దశాబ్దాలుగా కుటుంబ సభ్యుల పాలనలో అస్తవ్యస్తమైన విధానాలతో పులివెందుల అభివృద్ధి ఆశించిన మేర సాగలేదని, కూటమి ప్రభుత్వానికి ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి మరియు సంక్షేమాలను ప్రజలకు దగ్గర చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

వేంపల్లెలో కన్నుల పండువగా వాసవి మాత గ్రామోత్సవం

-విజయలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం.. వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

వేంపల్లె అక్టోబరు 21 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విజయదశమి సందర్భంగా బుధవారం నిర్వహించిన వాసవి మాత గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. పట్టణ పురవీధుల్లో మంగళవాయిద్యాలు, విద్యుద్దీపాల అలంకరణలు, బాణసంచా వెలుగుల మధ్య సాగిన ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు.పది రోజుల పాటు ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. నెల్లూరుకు చెందిన అలంకార కర్త వి.వి. సత్యనారాయణ అమ్మవారిని వివిధ అవతారాల్లో అలంకరించగా, భక్తులు విశేషంగా దర్శించుకున్నారు.విజయదశమి సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవంలో వాసవి మాత విజయలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరుకు చెందిన జై మహాలక్ష్మి ఈవెంట్స్ వారి విద్యుద్దీపాల అలంకరణలు, మహారాష్ట్రలోని పూణేకు చెందిన కళాకారుల అఘోర వేషధారణలు, అనకాపల్లికి చెందిన కోమలపూడి క్రాకర్స్ వారి బాణసంచా ప్రదర్శన, గుంతకల్లుకు చెందిన భారత్ బ్యాండ్ మంగళవాయిద్యాలు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుధవారం అమ్మవారికి పొన్నుసేవ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు.ఉత్సవాల సందర్భంగా వేంపల్లె తహశీల్దార్ శివశంకర్ రెడ్డి, ఎంపీడీఓ కుళాయమ్మ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు ఆధ్వర్యంలో ప్రముఖులను దుశ్శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగాల కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, పాలకవర్గ సభ్యులు ఉత్సవాలను విజయవంతం చేసిన భక్తులకు, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మవరం జనసేన కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత











-కూటమి అభ్యర్థులు సమష్టిగా పనిచేయాలి: చిలకం మధుసూదన్ రెడ్డి

కదిలించే వార్త ధర్మవరం అక్టోబర్ 21

ధర్మవరం వట్టణంలో జనసేన పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన 10 మంది కూటమి అభ్యర్థులకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బీ-ఫారాలను అందజేశారు.

-బి-ఫారాలు అందుకున్న అభ్యర్థుల వివరాలు:

– 5వ వార్డు: రాళ్లపల్లి బాబు – 11వ వార్డు: అడ్డగిరి శ్యామ్ కుమార్ – 12వ వార్డు: కొండ దుర్గమ్మ– 15వ వార్డు: ఎంగలశెట్టి విజయలక్ష్మి – 18వ వార్డు: జుటూరు వెంకటేష్ – 25వ వార్డు: లింగాల లక్ష్మీ సుధా – 33వ వార్డు: సరితాల ఆశా భి – 34వ వార్డు: కణం జయమ్మ – 39వ వార్డు: కోటిరెడ్డి రాజారెడ్డి – 44వ వార్డు: బి. వెంకటరాముడు వీరంతా కూటమి తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలవనున్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి అభ్యర్థులతో మాట్లాడుతూ, కూటమి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో సమష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసేలా కూటమి నాయకుల తీరు



-వైసీపీ నేతలు టార్గెట్ గా దాడులు అరాచకాలు

-ఎంపీ వైఎన్ అవినాష్ రెడ్డి కామెంట్స్ .

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసేలా కూటమి నాయకులు ప్రవర్తిస్తున్నారని, వైసీపీ నేతలు ఆస్తులు వైసీపీ నేతలు టార్గెట్ చేసి దాడులు అరాచకాలు పాల్పడుతున్నారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన వత్రికముకంగా మాట్లాడుతూ గత, వారం రోజులుగా పులివెందులతో పాటు అనేక ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. నామినేషన్ వేయాలంటే, నామినేషన్ వరిశీలన పూర్తి చేసుకోవాలంటే యుద్ధం చేయాల్సిన వరిస్థితి, వీటన్నిటి నుంచి బయటవడిన ప్రయోజనం లేదు, ప్రశాంతంగా స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే పరిస్థితి లేదు,నాలుగు రోజుల క్రితం పులివెందులలో ఒక చికెన్ సెంటర్ ను తగలబెడుతున్న దృశ్యాలు స్పష్టంగా ఉన్నాయి ఇప్పటివరకు నిందితులపై చర్యలు తీసుకోలేదు,ఆ షాపును తగలబెట్టిన టిడిపి నాయకులు ఆక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, షామీరని స్పష్టంగా తెలుస్తున్న ఎందుకు అరెస్టు చేయలేదు, కౌన్సిల్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి చెందిన ట్రక్కులను కాల్చివేశారు, ఇంత స్పష్టంగా దాడులు గురించి సమాచారం తెలుస్తున్న పోలీసులు ఎ దుకు చర్యలు తీసుకోవడం లేదు..పోలీసుల దగ్గరుండి ప్రోత్సహిస్తూ ఈ దాడులు చేయిస్తున్నారన్న అనుమానం మాకు కలుగుతోందని, పోలీసులు అధికార యంత్రం ఇంత ఊడిగం చేయాల్సిన అవసరం ఎందుకొస్తుందో అని ప్రశ్నిస్తున్నాం,ఒకరీద్దరీని భయపడితే ప్రచారం చేసుకోకుండా భయపడి వెనక్కి వెళ్తారని వాళ్ళ ఆలోచన,మరో అభ్యర్థి బైక్ కాల్చారు ఇంటిపై పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించారు. స్థానికులు మేలుకోడంతో అక్కడినుంచి పారిపోయారు. నామినేషన్ కేంద్రం వద్ద జరిగిన ఘటన సంబంధించి దాదాపు 900 మంది పైన కేసులు పెట్టారు.సంబంధం లేని అరెస్టు చేస్తున్నార అని మండివడ్డారు. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి వైఎన్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

ఎంపీటీసీ, జెడ్పిటిసి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలన




పులివెందుల, కదిలించే వార్త

అక్టోబర్ 21:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నేవథ్యంలో పులివెందుల డీఎస్పీ బి. మురళి , పులివెందుల ఆర్డీవో చిన్నయ్య లతో మంగళవారం స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించి పరిశీలించారు., ఎన్నికలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేవట్టాల్సిన జాగ్రత్తలు, పటిష్టమైన భద్రతా నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో ఎంపీటీసీ నామినేషన్ల పర్వం

-తొలిరోజు 3 దాఖలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 21

సింహాద్రిపురం మండల వరిధిలో జరగనున్న ఎంపీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.తొలిరోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలైనట్లు మండల వరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.?మండలంలోని గురుజాల,తెలికి, హిమకుంట్ల ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. దాఖలైన వాటిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరపున ఇద్దరు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున ఒక అభ్యర్థి నామినేషన్ వేసినట్లు ఆయన పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద అధికారులు వటిష్ట ఏర్పాట్లు చేశారు.

తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 21 అక్టోబర్

జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా, తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఈరోజు స్వయంగా సందర్శించి పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి విచ్చేసిన వలువురు ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను ఆయన ఆప్యాయంగా పలకరించి,వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ -- రేణిగుంట నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 అక్టోబర్

రేణిగుంట మండలంలో ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక మండల వరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని స్వయంగా సందర్శించి పరిశీలించారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులకు మరియు వారి బలపరిచే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా,మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం చేపట్టిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను కూడా ఆయన సమీక్షించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా పాటించాలి అని కూటమి నాయకులకు తెలియజేశారు

పులివెందులలో వైభవంగా ముగిసిన నవరాత్రి వేడుకలు

-కన్నుల పండుగగా గ్రామోత్సవం, శమీ వృక్ష పూజలు, పాన్పు సేవ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

పులివెందుల పట్టణ పరిధిలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగవంగా వైభవంగా నిర్వహించగా, పదవరోజు రోజున అమ్మవారు విజయలక్ష్మి ఓంకారంలో దర్శనం అనంతరం శమీ వృక్ష పూజలు మరియు గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పులివెందులలోని అమ్మవారి చాలా కన్యకా పరమేశ్వరి దేవి, పద్మావతి సమేత వెంకటరమణ స్వామి ఆలయం, అంకాలమ్మ స్వామి దేవస్థానం ఆలయాలలో అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. నవరాత్రి వేడుకలలో భాగంగా పది రోజులపాటు అమ్మవారి వేడుకలు వైభవంగా కొనసాగుగా వులివెందుల లోని పూలంగల నుండి నుండి ప్రారంభమైన గ్రామోత్సవం ప్రధాన వీధుల గుండా అమ్మవారి శాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా విజయదశమి రోజున సాయంకాలం హాజరైనటువంటి విజయ ముహూర్త సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడి సాయిబాబా విజయదశమి పుణ్య తిథిని పురస్కరించుకొని విజయదశమి రోజున సాయి మందిరంలో ఆలయ నిర్వాహక కుటుంబ సభ్యులు మరియు భక్తుల ఆధ్వర్యంలో బాబా మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం సాయంకాల సమయంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



దసరా పండుగ సందర్భంగా వైభవంగా జరిగినది ఛైర్మన్ మందపల్లి బాబు




తిరుపతి రూరల్ కదిలించే వార్త 21అక్టోబర్

తిరుపతిలో అమ్మవారి దేవాలయము నందు దసరా శరన్నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించుకుని ,ఈరోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి తిరుపతిలో లీన్ నగర్ లో అలంకారంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో ఈరోజు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు అలంకరించి,సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ,మహా విశేష హారతి, విజయదశమి రోజున విజయానికి చిహ్నంగా జమ్మి చెట్టు పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో మహిళలు సుమారు 500 మంది పైన పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త మందపల్లి బాబు.సభ్యులు మురళి. కుమారి. నిర్వహించడం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని మొక్కులు తీర్చుకున్నారు

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి మీ వార్డులో అభివృద్ధి, సంక్షేమం అందిస్తాం.

-టీడీపీకి అండగా నిలిచి అవకాశం ఇవ్వండి"

-సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-టిడిపి కౌన్సిల్ అభ్యర్థి షేక్ మహబూబ్ జాన్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే మీ వార్డులో అభివృద్ధి, సంక్షేమం అందిస్తామని, టీడీపీకి అండగా నిలిచి అభివృద్ధికి అవకాశం ఇవ్వండి అని, పులివెందుల వట్టణంలోని స్థానిక 24వ వార్డు నందు వార్డ్ ఇంచార్జ్ మహబూబ్బాషా సతీమణి, టిడిపి కౌన్సిలర్ అభ్యర్థిగా, ఎంపిక,అయినటువంటి, షేక్ మహబూబ్ జాన్ తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ జాన్ మాట్లాడుతూ తన భర్త,అయినటువంటి, షేక్ మహబూబ్ బాషా గత వది సంవత్సరాల నుండి ఆ యొక్క ఏరియాలలో వాటర్ సరఫరా, తాగునీరును ఇంటింటికీ అందిస్తున్నారని, కేవలం ఐదు రూపాయలకే అలాగే ఆ యొక్క ఏరియాకు ఆర్ఓ ప్లాంట్ ను కూడా తెప్పించారని, అలాగే ఎవరికీ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించే వారమణి ఇవ్వుడు తనకు ఓటు వేసి మా యొక్క గెలుపుకు సాయం చేసి నన్ను గెలిపించినచో మీకు మరింత సేవ చేసేందుకు మా కుటుంబం ఉత్సాహంతో కలదని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని మహబూబ్ జాన్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




నాగజ్యోతి నామినేషన్ దాఖలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 21

సింహాద్రిపురం మండలంలోని గురుజాల ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరపున బుధవారం నామినేషన్ దాఖలైంది.టీడీపీ అభ్యర్థిగా లోమడ నాగజ్యోతి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను లాంఛనంగా సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు.నియోజకవర్గ,మండల అభివృద్ధికి టీడీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

18వ వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలి

-టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి పళ్లెం కృష్ణ విజ్ఞప్తి

కదిలించే వార్త ధర్మవరం అక్టోబర్ 21 :



ధర్మవరం పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయనున్న టిడిపి నాయకుడు పళ్లెం కృష్ణ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో తనకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి, ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. 18వ వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో తాను ఎన్నికల బరిలో నిలవనున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలు తనను ఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని పళ్లెం కృష్ణ విజ్ఞప్తి చేశారు.

అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 21



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనా మావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో 2ఎంపీటీసీ స్థానాలకు టిడిపి నామినేషన్లు



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 21

లింగాల మండల పరిధిలో నవంబర్ 3 వ తేదీ జరగబోయే తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు బుధవారం (21) నామినేషన్ల కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఇప్పట్ల ఎంపీటీసీ స్థానానికి టిడిపి అభ్యర్థిగా పందిళ్ళపల్లి మనోహర్ రెడ్డి, కామసముద్రం ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి(దొండ్లవాగు) సంజీవరెడ్డి నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి సుహాసిని తెలిపారు.

-రోడ్డుపై బైఠాయించిన వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులు:

మండల పరిధిలోని 9 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్న ఆయాగ్రామాలకు చెందిన వైకాపా పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు బుధవారం ఉదయం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వైకాపా చెందిన ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు వైకాపా కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని లింగాల,పులివెందుల రహదారిపై బైఠాయించి తమను నామినేషన్లు వేసేందుకు ఆర్వో కార్యాలయానికి పంపాలని నినాదాలు చేశారు. అయినప్పటికీ పోలీసులు వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులను ఆర్వో కార్యాలయానికి పంపకపోవడంతో వెనుతిరిగి వెళ్లారు.

-ఆర్వో కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు:

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 9ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల కార్యక్రమం బుధవారం నుంచి మొదలవడంతో పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్, లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ఎలాంటి హింసాయుత సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.ం

తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడటం ఖాయం

-తెదేపా అభ్యర్థులకు అధికారిక బి-ఫామ్‌లు అందజేసిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 21 అక్టోబర్

ముఖ్య అతిథులుగా పాల్గొన్న పనబాక లక్ష్మి, నూకసాని బాలాజీ, సుగుణమ్మ

రాబోయే తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని తెదేపా ముఖ్య నేతలు ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ తరపున బరిలో నిలుస్తున్న అభ్యర్థులకు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి అధికారిక బి-ఫామ్‌లను అందజేశారు. అనంతరం బి-ఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి మరియు స్థానిక నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర తెదేపా నాయకులు, వివిధ డివిజన్ల ఇన్‌ఛార్జులు, క్లస్టర్, యూనిట్ బూత్ స్థాయి నేతలు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

-భక్తులకు వాహనసేవలతో పాటు మూలమూర్తి దర్శనం

-భారీ వర్షంలోనూ గరుడసేవకు విశేష ఏర్పాట్లు :

-టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల కదిలించే వార్త 21అక్టోబర్

తిరుమలలో టీటీడీ, జిల్లా, పోలీసు యంత్రాంగాల సమన్వయం, అర్చక స్వాములు, అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, భక్తుల సమిష్టి కృషితో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు అందించిన సేవలను వివరించారు. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు జరిగిన బ్రహ్మోత్సవాల్లో దేశవిదేశాల నుంచి విచ్చేసిన భక్తులకు వాహనసేవలతో పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం కల్పించామని చెప్పారు. గరుడసేవ రోజున ఉదయం నుంచి భారీ వర్షం కురిసినా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి సేవను వీక్షించారని, వారికి అల్పాహారం, అన్నప్రసాదాలు, బాదం పాలు, సుండలు, జ్యూస్, బిస్కెట్లు అందించామని తెలిపారు.

-బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందించిన సేవలు

అక్టోబరు 12 నుంచి 19వ తేదీ వరకు ఎనిమిది రోజుల్లో: 6.46 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం. రూ.25.79 కోట్ల హుండీ కానుకలు. 22.60 లక్షల అన్నప్రసాదాల పంపిణీ. 2.44 లక్షల మంది భక్తుల తలనీలాల సమర్పణ. 34.34 లక్షల లడ్డూల విక్రయం. గరుడసేవ రోజున చైర్మన్ తో కలసి పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు గ్యాలరీలు, క్యూల్లైన్లలో వర్యటించి భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.

-సాంస్కృతిక, పుష్ప, విద్యుత్ అలంకరణలతో ఆధ్యాత్మిక వైభవం

వాహనసేవలకు ముందు 26 రాష్ట్రాలు మరియు ఖతర్, దుబాయ్ నుంచి వచ్చిన 252 కళాబృందాలకు చెందిన సుమారు 6,777 మంది కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శించారు. గరుడసేవ రోజున 17 రాష్ట్రాల నుంచి 31 కళాబృందాలకు చెందిన 863 మంది కళాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శనలిచ్చిన కళాబృందాలను ప్రతిరోజూ టీటీడీ ఈవో సన్మానించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సుమారు 60 టన్నుల పుష్పాలు, 5 లక్షల కట్‌ఫ్లవర్స్, 80 వేల సీజనల్ పుష్పాలతో అలంకరణలు చేపట్టాం. తిరుమల, తిరుపతిలో విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేయడంతో పాటు వాహనసేవల వీక్షణకు 36 భారీ డిజిటల్ స్క్రీన్లు అందుబాటులో ఉంచాం. ప్రపంచవ్యాప్తంగా భక్తులు బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు నిర్వహించాం.

-రవాణా, వైద్య, భద్రతా ఏర్పాట్లు

ఏపీఎస్ఆర్టీసీ ద్వారా తిరుపతి నుంచి తిరుమలకు 13,608 ట్రిప్పుల్లో 4.01 లక్షల మంది, తిరుమల నుంచి తిరుపతికి 13,667 ట్రిప్పుల్లో 5 లక్షల మంది ప్రయాణించారు. తిరుమలలో 39 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురాగా, గత వది రోజుల్లో 6,900 ట్రిప్పుల ద్వారా సుమారు 7 లక్షల మంది భక్తులకు స్థానిక రవాణా సౌకర్యం కల్పించాం. భక్తులకు సేవలందించేందుకు 4,500 మంది శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. వైద్య సేవల కోసం 85 మంది వైద్యులు, 60 మంది పారామెడికల్ సిబ్బంది, 20 అంబులెన్సులు, నాలుగు మొబైల్ క్లినిక్‌లను అందుబాటులో ఉంచాం. బ్రహ్మోత్సవాల్లో 2,800 మంది



పోలీసులు, 2,000 మంది విజిలెన్స్ సిబ్బంది విధులు నిర్వహించగా, గరుడసేవ రోజున అదనంగా 1,000 మంది పోలీసులను ఏర్పాటు చేశాం . ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం.

-పారిశుద్ధ్యం, భక్తుల భద్రతకు ప్రాధాన్యం

గరుడసేవ రోజున 3,500 మంది పారిశుద్ధ్య సిబ్బంది సేవలందించారు. సేకరించిన సుమారు 183 టన్నుల తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించిన అర్చక స్వాములు, పాలకమండలి సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, జిల్లా, పోలీసు యంత్రాంగాలు, శ్రీవారి సేవకులు, వైద్య, పారిశుద్ధ్య సిబ్బంది, భక్తులకు చైర్మన్ బీఆర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా భక్తులకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి సభ్యులు సదాశివరావు, శ్రీ నరేష్ కుమార్, దర్శన్, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

-నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (MCC) అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ.

-నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు -- పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశం.

-అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచన.

తిరుపతి రూరల్ కదిలించే వార్త 21 అక్టోబర్



తిరుపతి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు,తో కలిసి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తిరుపతిలోని జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తును పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ చంద్రగిరి, రేణిగుంట, పాకాల ప్రాంతాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో, ఈ మూడు రోజుల పాటు నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (వీజజ)ను కచ్చితంగా అమలు చేస్తూ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థులు, వారి ప్రతినిధులు నిర్ణీత నిబంధనల ప్రకారం కేంద్రాల్లోకి ప్రవేశించేలా చూడాలని ఎస్పీ సూచించారు. అనవసరమైన గుమిగూడింపులను నియంత్రిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలు, బెదిరింపులు, ఉద్రిక్తతలకు దారితీసే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక అప్రమత్తత పాటించాలని స్పష్టం చేశారు. ఏదైనా అవాంఛనీయ పరిస్థితి తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, చట్టప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలను అధికారులు ఖచ్చితంగా పాటించాలి

-జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 21 అక్టోబర్

తిరుపతి, మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మరియు మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల వినియోగంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా పి.ఓ. డైరీని వినియోగించాలని, ఎన్నికల విధులకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి అందులోని నిబంధనలు, విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు, ఎన్నికల నియమావళి అమలు, ఓటర్లకు అవసరమైన సౌకర్యాల కల్పన, ఎన్నికల సామగ్రి నిర్వహణ తదితర అంశాలపై సిబ్బ ందికి అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ ప్రారంభానికి ముందు నిర్వహించాల్సిన తనిఖీలు, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ ప్రక్రియ, వాటి భద్రత, రవాణా, పోలింగ్ ముగిసిన అనంతరం బాక్సులను సంబంధిత అధికారులకు అప్పగించే విధానాలను వివరించారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన ప్రతి విధానాన్ని నిబంధనల ప్రకారం అమలు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డివ్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జోరు వానలో.. ప్రచార హోరు తొలి రోజు ఎన్నికల ప్రచారానికి కూటమి శ్రీకారం

తిరుపతి కదిలించే వార్త 21 అక్టోబర్

తిరుపతి నగరంలో తొలిరోజు కూటమి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ మన్యం. శ్రీనివాస్ ప్రసాద్ ప్రచారం సాగింది. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సాధారణంగా. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ హరిప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, తాతయ్యగుంట ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, జనసేన నాయకుడు ప్రణీత్ తో కలిసి తిరుపతికి ఈశాన్యం వైపున తిమ్మినాయుడు పాళెం హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లతో మమేకమవుతూ ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ... మేయర్ అయ్యాక చేపట్టబోయే అభివృద్ధిని వివరించారు. తిమ్మినాయుడు



పాళెం ప్రజలు కర్పూర హారతులు అందిస్తూ స్వాగతం పలుకుతూ మేమంతా కూటమి ప్రభుత్వం వైపే ఉన్నామంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ప్రతిపక్షాల నామినేషన్లకు అడ్డంకులు

-సీసీ కెమెరాల పర్యవేక్షణలో, కేంద్ర బలగాల రక్షణలో ఎన్నికలు నిర్వహించాలి: గాలి చంద్ర

కడప అక్టోబర్, 21 కదిలించే వార్త

ఓటమి భయంతోనే అధికార టీడీపీ నాయకులు ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. నామినేషన్లను అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం కడప కలెక్టరేట్‌లో డీఆర్వో మల్లికార్జునుడిని సీపీఐ ప్రతినిధి బృందంతో కలిసి ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ.. వైఎస్సార్ కడప జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో ప్రతిపక్ష అభ్యర్థులకు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. జమ్మలమడుగు మండలంలో సీపీఐ



అభ్యర్థి రాంప్రసాద్ నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కొని చించివేశారని, పోరుమామిళ్లలో సీపీఐ అభ్యర్థి పిడుగు మస్తాన్‌ను నామినేషన్ కేంద్రంలోకి పోలీసులు అనుమతించలేదని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల సమయంలోనూ ప్రతిపక్ష అభ్యర్థులపై దాడులు జరిగాయని ఆరోపించారు. నామినేషన్ కేంద్రాలను నామినేటెడ్ కేంద్రాలుగా మార్చే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, నామినేషన్ల దాఖలు నుంచి ఓట్ల లెక్కింపు వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్లను అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. వెంకట్, శివ, కే.సీ. బాదుల్లా, లింగన్న, ఈశ్వరయ్య, చంద్రగుప్త, రమణ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థులకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించాలి

-అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించాలి -- ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికంగా వ్యవహరించాలి

-జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 21 అక్టోబర్

తిరుపతిలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం లభించని, తగిన భద్రత లేక నామినేషన్లు సమర్పించలేకపోయిన అభ్యర్థులకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవసరమైన అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేత. బుధవారం ఈ అంశంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు తిరుపతి కలెక్టరేట్ లోని మిని విసి హాల్ నుండి కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జయకృష్ణ, డి ఆర్ ఓ జి. నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేత సంబంధిత అధికారులను ఆదేశించారు. నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారంటూ అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, విశ్వసనీయ ఆధారాలతో కూడిన సమగ్ర నివేదికలను తక్షణమే సమర్పించాలని సూచించారు. నామినేషన్ల దాఖలుకు అదనంగా ఒకటి లేదా రెండు రోజుల సమయం కల్పించే అవకాశం ఉంటుందని, ఈ అవకాశం అందరు అభ్యర్థులకు వర్తించదని, నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని లేదా అవకాశం నిరాకరించారని అధికారికంగా ఫిర్యాదు చేసిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. 19 పురపాలక సంఘాలకు సంబంధించి అందిన ఫిర్యాదులను పరిశీలించి, అర్హులైన అభ్యర్థుల విషయంలో వాస్తవాలను నిర్ధారించాలన్నారు. అభ్యర్థులు సమర్పించిన ఫిర్యాదుల్లోని అంశాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎదురైన ఇబ్బందులు, జరిగిన ఘటనల వివరాలను సేకరించాలని సూచించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్ హెచ్ ఓ), రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓ), మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, నామినేషన్ కేంద్రాల నుంచి అవసరమైన సమాచారం, ఆధారాలను సేకరించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఈ నివేదికలను అదే రోజు ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల అమలుపై అధికారులకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే తెలియజేయాలని, అవసరమైన న్యాయ సలహా తీసుకుని తదుపరి మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రతిని పరిశీలించిన అనంతరం మరింత స్పష్టమైన సూచనలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని



పోలీసు శాఖకు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీలు) తమ పరిధిలో పరిస్థితులను సమీక్షించి, అవసరమైన పోలీసు బలగాల మోహరింపునకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ముందస్తు అరెస్టులు, ఇతర నిరోధక చర్యలు చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా ఉండాలని, ఏ అభ్యర్థి పట్ల వివక్షకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం కలిగేలా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అధికారులు సమర్పించే నివేదికలు, ఆధారాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఏ పట్టణ స్థానిక సంస్థల్లో నామినేషన్ల దాఖలుకు అదనంగా ఒకటి లేదా రెండు రోజుల సమయం కల్పించాలనే అంశంపై తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇన్స్పెక్టర్ ఆర్.ఆర్.కె కిషోర్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21





పులివెందుల పట్టణంలోని నూతన బస్టాండ్ పరిసర ప్రాంతాలను కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ఆర్ కె కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పులివెందుల బస్టాండు చాలా సౌకర్యాలతో కూడి ఉందన్నారు. బస్టాండు చాలా పరిశుభ్రంగా ఉందన్నారు. ప్రయాణికులు బస్టాండు లోపల సిగరెట్లు బీడీలు గుట్కాలు లాంటివి వాడకూడదన్నారు. అలా వారిని 200 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కార్లు, జీపులు, ద్విచక్ర వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలుపుదల చేస్తున్నారని పార్కింగ్ ప్లేస్ లో మాత్రమే నిలపాలని అలా నిలబడి వారికి 200 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన డిపోలో అన్ని సెక్షన్లను పరిశీలించి ఉద్యోగులు ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి, ఏ,ఎన్ చారి ఆర్,ఎం,ఎస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ు

పల్లకి సేవలో అయ్యప్ప భక్తులు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 21

పులివెందుల పట్టణ పరిధిలోని అతి పురాతనమైన మిట్టమల్లే స్వామి ఆలయంలోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారము అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వల్లకిలో ఉంచి అయ్యప్ప భక్తులు ఊరేగించారు. శ్రీపతి చిన్న బాలుడు కుమారుడు శ్రీపతి చక్రవర్తి ఆధ్వర్యంలో నూతనంగా అయ్యప్ప స్వామివారికి పల్లకిని చేయించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించి సాయంత్రము పల్లకి సేవను ప్రారంభించారు. అయ్యప్ప భక్తులు వల్లకిని పట్టుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం ఆల నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

కడప అమీన్ పీర్ దర్గాలో 25 నుంచి 30 వరకు ఘనంగా ఉరుసు మహోత్సవాలు

-82వ జాతీయ ఉర్దూ కవి సమ్మేళనం, ముషాయిరా నిర్వహణ

కడప అక్టోబర్ 21 కదిలించే వార్త

కడప నగరంలోని అమీన్ పీర్ రోడ్డులో ఉన్న ఆస్థాన్-ఏ-మగ్దూములాహి (అమీన్ పీర్ దర్గా)లో హజరత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లాకష్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిస్తీ ఖాదరి (మస్తాన్ సాహెబ్ పీర్ సాహెబ్) వారి ఉరుసు మహోత్సవాలు ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తునామని దర్గా చీఫ్ ముజావర్ అమీరుద్దీన్ మేనేజర్ మేనేజర్ మహమ్మద్ అలీ ఖాన్ లు తెలిపారు. పెద్ద దర్గా పీఠాధిపతి ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 25న గంధ మహోత్సవం, గంధ కలశం ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. 26న ఉరుసు వేడుకలు, చాదర్ సమర్పణ, ఖవ్వాలి కార్యక్రమాలు ఉంటాయి. 27న ప్రత్యేక ప్రార్థనల అనంతరం రాత్రి 10 గంటలకు 82వ ఆల్ ఇండియా ఉర్దూ కవి సమ్మేళనం (ముషాయిరా) నిర్వహించనున్నారు. 28న ప్రముఖ ఖవ్వాలి కళాకారులతో రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కార్యక్రమం జరుగుతుంది. 29న శేషాచల పర్వతంలోని మస్తాన్ స్వామి తవస్సు చేసిన గుహ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, జెండా ప్రతిష్ఠ, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తారు. అనంతరం కడపలోని దర్గాలో పూల చాదర్ సమర్పణ, ఖవ్వాలి కార్యక్రమాలు ఉంటాయి.ఈ ఉరుసు మహోత్సవాలకు భక్తులు, సూఫీ పండితులు, కవులు, నగర



ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి: ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

-అభివృద్ధి, సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది

కడప అక్టోబర్ 21 కదిలించే వార్త

కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. సుప్రీంకోర్టుకు వైసీపీ వెళ్లిన నేపథ్యంలో వచ్చిన తీర్పు, ఆ పార్టీ చేస్తున్న ప్రచారాల మధ్య తేడాను ప్రజలు గమనించాలని అన్నారు. ఎన్నికల సమయంలో 19 చోట్ల దాడులు జరిగాయని వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, దీనిపై ఎన్నికల సంఘాన్ని న్యాయస్థానం వివరణ కోరిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏకగ్రీవాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆదినారాయణ రెడ్డి హితవు పలికారు. గతంలో రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చారని, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల అభివృద్ధిని అడ్డుకున్నారని జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం, మద్యం కుంభకోణం, జగనన్న కాలనీల పేరుతో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబును సైతం అరెస్టు చేసిన గత ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ అభివృద్ధిని సహించలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. సానుభూతి కోసం వైసీపీ కవట నాటకాలు: బీటెక్ రవి పులివెందులలో అల్లర్లకు ఎంపీ అవినాష్ రెడ్డే కారణమని ఆరోపణ వైసీపీ నేతలపై విమర్శలు చేశారు. పులివెందులలో టీడీపీ నాయకులు టిప్పర్లకు నిప్పు పెట్టించారని ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపించడం సరికాదన్నారు. కేవలం సానుభూతి పొందేందుకే వైసీపీ నేతలు దాడులు చేయించుకుని, తిరిగి కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. కడపలో వైసీపీ మేయర్ అభ్యర్థి ఇంటిపై దాడి జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని చూపించాలని డిమాండ్ చేశారు. ఫుటేజీ చూపించాలని అడిగితే ఎందుకు చూపించడం



లేదని ప్రశ్నించారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఎక్కడ అడుగుపెడితే అక్కడ విధ్వంసకర వరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. పులివెందులలో జరిగిన అల్లర్లకు ఆయనే కారణమని బీటెక్ రవి విమర్శించారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, ఎంపీ అవినాష్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అవినాష్ రెడ్డి ఎక్కడ అడుగు పెడితే అక్కడ వినాశనమే

-సానుభూతి కోసం వారే వారి వాహనాలను తగలబెట్టుట

-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

కడప కదిలించే వార్త అక్టోబర్ 21



ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎక్కడ పాదం పెడితే అక్కడ వినాశనమే అని, సానుభూతి కోసం పాత లారీలను వారే తగలబెట్టుకున్నారని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో ఆయన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఇంచార్జ్ భూపేష్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలోపాడుబడిన డొక్కు లారీలను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం, సానుభూతి పొంది తమపై బురద చల్లేందుకే వైసీపీ వారే స్వయంగా తగలబెట్టి ఉంటారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై పోలీసులు పూర్తి విచారణ జరిపి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిజమైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పులివెందులలో జరిగిన ఫైరింగ్, కడపలో జరిగిన రాళ్ల దాడికి అవినాష్ రెడ్డే కారణమని, ఆయన ఎక్కడ అడుగు పెడితే అక్కడ వినాశనమేనని విమర్శించారు.ఇటీవల జరిగిన అల్లర్లు , ఫైరింగ్ కేసుల్లో అవినాష్ రెడ్డి స్వయంగా నాయకత్వం వహించి ముద్దాయిగా ఉన్నారని, కాబట్టి ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. ప్రజాస్వామ్య వద్ధతిలోనే మేము ఎన్నికలు నిర్వహిస్తున్నామే తప్ప అల్లర్లు ఎక్కడ చేయలేదన్నారు. వాహనాలు తగలబెడితే మాకు ఏమి వస్తుందన్నారు.

వేంపల్లె మండలంలో మొదటి రోజు 22 నామినేషన్లు

-టీడీపీ నుంచి 19, జనసేన నుంచి 2, బీజేపీ నుంచి ఒకటి.. వైసీపీ నుంచి నిల్

వేంపల్లె అక్టోబరు 21 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వేంపల్లె మండలంలో ఎంపీటీసీ స్థానాలకు బుధవారం ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో తొలిరోజు మొత్తం 22 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి 19, జనసేన పార్టీ నుంచి 2, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగసుధ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు.

-వివిధ స్థానాలకు నామినేషన్లు

వేంపల్లె మండలంలోని వలు ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వేంపల్లె ఎంపీటీసీ-1 స్థానానికి రామమునిరెడ్డి, ఎంపీటీసీ-2కు మహమ్మద్ ఇనాయతుల్లా, ఎంపీటీసీ-4కు మారుతికుమార్, జి. రవి, ఎంపీటీసీ-5కు బీజేపీ తరఫున సుష్మా, ఎంపీటీసీ-6కు టీడీపీ తరఫున వేమకుమార్, ఎంపీటీసీ-7కు బి. అంజనమ్మ, ఎంపీటీసీ-8కు జనసేన తరఫున పోతిరెడ్డి వరలక్ష్మి, నాగసుబ్బరాయుడు, ఎంపీటీసీ-10కు రజియా నామినేషన్లు సమర్పించినట్లు సమాచారం.అలవలపాడు ఎంపీటీసీ స్థానానికి బాలస్వామిరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నిర్మలజ్యోతి, ముత్తుకూరు స్థానానికి నాగలక్ష్మమ్మ, సంజీవమ్మ, కత్తులూరు స్థానానికి సుభాషిణి, టి. వెలమవారిపల్లె స్థానానికి దేవాళ నాయక్, బక్కన్నగారిపల్లె స్థానానికి మనోజ్‌కుమార్ నాయుడు, ఓబులనాయుడు, జయరాముడు, ఇడుపులపాయ స్థానానికి సలీమా నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిసింది.

-మూడు స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు

మండలంలోని అలిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానంతో పాటు వేంపల్లె పరిధిలోని 3, 9వ ఎంపీటీసీ స్థానాలకు తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండటంతో రానున్న రోజుల్లో మరింత మంది అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించే అవకాశం ఉంది.

శ్రీ వాసవి మాతకు సామూహిక వడి బియ్యం

-లక్కీ డిప్ విజేతలైన 16 మంది మహిళలకు వడి బియ్యం అందజేత





వేంపల్లె అక్టోబరు 21 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు సామూహిక వడి బియ్యం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వసంతోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాత పుల్లగుర అరవింద్ సహకారంతో లక్కీ డిప్‌లో విజేతలుగా నిలిచిన 16 మంది మహిళలకు వడి బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బారావు, కళ్యాణ మండపం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిల్లంగి అష్టలక్ష్మి అమ్మవారి ఆలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు

-భక్తిశ్రద్ధలతో శమీ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

కిర్లంపూడి.అక్టోబర్ 21 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో కొలువైన శ్రీ అష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో బుధవారం విజయదశమి పర్వదిన వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి సుప్రభాత సేవ, ధూప సేవ, బిల్వార్చన, తులసీదళ సేవ, పుష్పార్చన, శ్రీచక్ర కుంకుమార్చన, శ్రీచక్రానికి పంచామృత అభిషేకాలు, మహా నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శమీ పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిపారు. చిల్లంగి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విజయదశమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



సత్యదీక్షపై భక్తులకు సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు ప్రచారం

-సత్యదీక్ష ఆహ్వాన పత్రికల పంపిణీ

కిర్లంపూడి.అక్టోబర్ 21 (కదిలించే వార్త):

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సత్యదీక్షపై భక్తులకు అవగాహన కల్పిస్తూ, సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు భక్తులకు ఆహ్వాన పత్రికలను అందజేస్తున్నారు. దేవస్థానం ఈఓ నల్లం సూర్య చక్రధర్, చైర్మన్ ఐ వి రోహిత్ ఆదేశాల మేరకు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.నవంబర్ 4, బుధవారం నుంచి డిసెంబర్ 1 వరకు 27 రోజులపాటు సత్యదీక్ష కొనసాగనుంది. భక్తులు 27 రోజులపాటు లేదా 18 రోజులు, 9 రోజులపాటు కూడా సత్యదీక్షను ఆచరించవచ్చని కృష్ణబాబు వివరించారు.సత్యనారాయణ స్వామివారికి ఒకరోజు వ్రతం ఆచరిస్తే లభించే ఫలితం కంటే 27 రోజుల సత్యదీక్షతో వెయ్యి రెట్లు ఫలితం లభిస్తుందని స్థలపురాణాల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. సత్యదీక్ష నియమాలతో పాటు నవంబర్ 24న నిర్వహించనున్న స్వామివారి గిరిప్రదక్షిణ, తెప్పోత్సవం గురించి భక్తులకు వివరించారు. వేలంక, చిల్లంగి, జగపతినగరం, కిర్లంపూడి, గెద్దనాపల్లి, రాజుపాలెం, రామకృష్ణాపురం తదితర ప్రాంతాల్లో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడక సాయికుమార్,



నరసింహమూర్తి, శేషాద్రి శేషు, తాతీలు, వెంకటేష్, రాంబాబు, నాగమణి, అమ్మలు తదితర భక్తులు పాల్గొన్నారు.

శ్రీ మాధవి , శ్రీనివాసరెడ్డి పరిశీలించిన ప్ర మాధవి , శ్రీనివాసరెడ్డి.

కడప అక్టోబర్ 21 కదిలించే వార్త



కడప నగరంలోని 44వ డివిజన్ పరిధిలోని మార్కెట్ నందు కార్పొరేషన్‌కు చెందిన గదులు కూలిపోయిన ఘటనపై ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి తక్షణమే స్పందించారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. స్థానిక వ్యాపారులు, ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మార్కెట్ వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే కడప నగర పాలక సంస్థ కమిషనర్ తో చర్చించి, అత్యాధునిక వసతులతో కొత్త గదుల నిర్మాణానికి తగిన చర్యలు చేపడతామని అక్కడి వారికి భరోసా కల్పించారు.

టీడీపీకి దాసరి రమేష్ గుడ్‌బై వైసీపీలో చేరిక

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వ్రత్తిపాడు వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు



ఏలేశ్వరం,అక్టోబర్ 21 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, ఏలేశ్వరం సొసైటీ మాజీ డైరెక్టర్, మాజీ మండల యువజన విభాగం కన్వీనర్ దాసరి రమేష్ తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వ్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దాసరి రమేష్‌తో పాటు ఆయన అనుచరులకు ముద్రగడ గిరిబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో వైసీపీ విజయానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని దాసరి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశీ విశ్వనాధ్, మాజీ సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు, గుల్లంపూడి గంగాధర్, నీరుకొండ అర్జునరావు, సేనావతి సుబ్రహ్మణ్యం, బర్రె బాలాజీ, దెయ్యాల విష్ణు, తోట పెద్దిరాజు, బుద్ధ గణేష్, సింగిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిరుప్రాయంలోనే అద్భుత ప్రజ్ఞ

-నవరాత్రులలో అమ్మవారి నవరూపాలను కళ్ళకు కట్టిన ఐదో తరగతి విద్యార్థిని శివాని

-గండేపల్లి మండలంలో విశేష ప్రశంసలు అందుకుంటున్న చిన్నారి చిత్రకళా ప్రతిభ





గండేపల్లి అక్టోబర్ 21 (కదిలించే వార్త) :

దేవీ నవరాత్రుల పవిత్ర వేళ.. ఆ జగన్మాత దివ్య రూపాలను తన లేలేత చేతులతో కాగితంపై ఆవిష్కరించి అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది ఓ చిన్నారి. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వల్లభశెట్టి శివాని తన సృజనాత్మకతకు పదునుపెట్టి, అమ్మవారి తొమ్మిది అవతారాలను అద్భుతమైన చిత్రలేఖనాలుగా మలిచింది. ?ఎర్రవరం శ్రీ సూర్య పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శివాని.. నవరాత్రులు ప్రారంభమైన నాటి నుంచి ప్రతిరోజూ ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి విభిన్న రూపాలను అద్భుతంగా చిత్రీకరించింది. శ్రీ బాలా త్రిపుర సుందరి, గాయత్రీ దేవి, అన్నపూర్ణా దేవి, మహా చండి, లలితా త్రిపుర సుందరి, సరస్వతి దేవి, మహాలక్ష్మి, కనకదుర్గ మాత తదితర తొమ్మిది రూపాలను తూచా తప్పకుండా, కన్నులపండువగా గీసి చూపరులను ఆకట్టుకుంది. ?చిన్న వయసులోనే అమ్మవారిపై ఉన్న భక్తిని, చిత్రలేఖనంపై తనకున్న మక్కువను చాటుకున్న శివాని ప్రతిభ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. చిన్నారి ప్రతిభను గుర్తించి అభినందించిన శ్రీ సూర్య పాఠశాల కరస్పాండెంట్ వీరబాబు, ఉపాధ్యాయ బృందం ఆమెను ప్రత్యేకంగా సత్కరించి ప్రోత్సహించారు. తోటి విద్యార్థులు సైతం శివానిని అభినందించారు. భవిష్యత్తులో శివాని చిత్రలేఖన రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరెన్నో అద్భుతమైన చిత్రాలు గీయాలని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు మనసారా ఆకాంక్షించారు.

ఎంపీటీసీ నామినేషన్లకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు





జగ్గంపేట అక్టోబర్ 21 (కదిలించే వార్త):

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జగ్గంపేట మండల పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ టి. రఘునాథరావు తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో అనధికారిక వ్యక్తుల గుమిగూడటం, వాహనాల ప్రవేశం నిషేధమని స్పష్టం చేశారు. ఆర్వో ఛాంబర్‌లోకి అభ్యర్థితో పాటు ఇద్దరు ప్రతిపాదకులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ టి. రఘునాథరావు కోరారు.

రామవరం-1 టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా అడబాల వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు





జగ్గంపేట,అక్టోబర్ 21(కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం రామవరం-1 ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి జగ్గంపేట రావులమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. అక్కడ జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు. రామవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఎన్. అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాలో తొలిరోజు జడ్పీటీసీ నామినేషన్లు



గణేష్ రాజా రావుల (వైఎస్సార్ సీపీ), జగ్గంపేట మండలం.



పితాని ధనలక్ష్మి (జనసేనా), కాకినాడ రూరల్ మండలం.



గొల్లు శారద(వైఎస్సార్ సీపీ), రౌతులపూడి మండలం.



వమ్మి వీరలక్ష్మి, గొల్లప్రోలు మండలం(వైఎస్సార్ సీపీ).



పాఠంశెట్టి వెంకట శ్రీదేవి, కిర్లంపూడి మండలం (వైఎస్సార్ సీపీ).



పాఠంశెట్టి సూర్యచంద్ర, కిర్లంపూడి మండలం (స్వతంత్ర అభ్యర్థి).



పి నాయకంపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా ఎలుబంటి లోవ కుమారి

కాకినాడ అక్టోబర్ 21 (కదిలించే వార్త):

జడ్పీటీసీ స్థానాలకు గణేష్ రాజా రావుల,జగ్గంపేట మండలం(వైఎస్సార్ సీపీ) -2 సెట్లు,సురేష్ కుమార్ రావుల, జగ్గంపేట మండలం(వైఎస్సార్ సీపీ)-2 సెట్లు,పితాని ధనలక్ష్మి, కాకినాడ రూరల్ మండలం (జనసేనా); డాకారపు ఎలిజిబెత్ జయప్రద, కాజులూరు మండలం (వైఎస్సార్ సీపీ), గొల్లు శారద, రౌతులపూడి మండలం(వైఎస్సార్ సీపీ), గొల్లు ఉమాదేవి, రౌతులపూడి మండలం (వైఎస్సార్ సీపీ), పోలినాటి పద్మ, కాజులూరు మండలం(వైఎస్సార్ సీపీ); గుర్రాల అప్పారావు తుని మండలం(కాంగ్రెస్), వమ్మి వీరలక్ష్మి, గొల్లప్రోలు మండలం(వైఎస్సార్ సీపీ), పాఠం శెట్టి వెంకట శ్రీదేవి, కిర్లంపూడి మండలం (వైఎస్సార్ సీపీ),పాఠం శెట్టి సూర్యచంద్ర, కిర్లంపూడి మండలం (స్వతంత్ర అభ్యర్థి) మొత్తం- 11 మంది అభ్యర్థులు నిమినేషన్లు దాఖలు చేశారు

జగ్గంపేట టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా జీను మణిబాబు

-నేడు నామినేషన్ దాఖలు

జగ్గంపేట అక్టోబర్ 21(కదిలించే వార్త):

జగ్గంపేట కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా జీను మణిబాబును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించారు.బుధవారం స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా తన వెంట ఉంటూ, ఏ పదవినీ ఆశించకుండా నిస్వార్థంగా పార్టీకి సేవలందిస్తున్న జీను మణిబాబును జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి మణిబాబును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం జీను మణిబాబు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ధన్యవాదాలు తెలిపారు.నేడు నామినేషన్

-భారీ జన సందోహంతో భారీ ర్యాలీ

గురువారం ఉదయం జగ్గంపేట నుండి భారీ జన సందోహంతో భారీ ర్యాలీగా బయలుదేరి కాకినాడలోని జిల్లా పరిషత్ భవనంలో తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు జీను మణిబాబు తెలిపారు. ఈ ర్యాలీకి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.తనకు అవకాశం ఇస్తే జిల్లా పరిషత్ నిధులతో జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, తన విజయానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కలిసికట్టుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, రేఖ బుల్లి రాజు, వీల మహేష్ గెద్దాడ సత్యవేణి, ఎస్ఏ గపూర్, వేములకొండ జోగారావు, సాంబత్తుల చంద్రశేఖర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గండేపల్లి ఎంపీపీ అభ్యర్థిగా శ్రీమంతుల నాగరత్నం

-వైస్ ఎంపీపీ అభ్యర్థిగా కందుల చిట్టిబాబు

గండేపల్లి అక్టోబర్ 21 (కదిలించే వార్త):

గండేపల్లి మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ అభ్యర్థులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించారు. జెడ్. రాగంపేట ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న శ్రీమంతుల నాగరత్నాన్ని ఎంపీపీ అభ్యర్థిగా, మురారి-1 ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న కందుల చిట్టిబాబును వైస్ ఎంపీపీ అభ్యర్థిగా ఖరారు చేశారు. వీరు టీడీపీ నేతృత్వంలోని కూటమి తరఫున బరిలో నిలుస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గండేపల్లి మండల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.తమకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కు శ్రీమంతుల నాగరత్నం, కందుల చిట్టిబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ధర్మవరంలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత..

-పది వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించిన జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు..

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 21:-

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున వది వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న వది మంది అభ్యర్థులకు బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీ-ఫారాలు (ఫీశీతీఏ-దీ) అందజేశారు. బీజేపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబుఎ అభ్యర్థులకు బీ-ఫారాలను అందించారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున 1, 6, 9, 11, 16, 19, 21, 35, 43, 46 వార్డుల్లో వది మంది అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు పార్టీ అధికారిక అభ్యర్థులుగా తమ నామినేషన్ల ప్రక్రియను కొనసాగించేందుకు బీ-ఫారాలు కీలకమైనవని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించే దిశగా అభ్యర్థులు కృషి చేయాలని సూచించారు. ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతున్నాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు వరస్పర సహకారంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కూటమి అభ్యర్థులు కృషి చేయాలని నాయకులు సూచించారు. అనంతరం బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు వాటిని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ గారికి సమర్పించారు.



స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాప్తాడు టిడిపిలో జోష్

-ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేసిన టిడిపి నాయకులు

-స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

-అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో రాప్తాడు టిడిపిలో ఒక జోష్ కనిపిస్తోంది. నియోజకవర్గంలో నామినేషన్ల పర్వాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా వర్యవేక్షించారు. ఆమె నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల కేంద్రాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను సందర్శించారు. ఎంపీటీసీ నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అభ్యర్థులకు తగిన సూచనలు చేస్తూ.. నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి. అభ్యర్థులందరూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా, చట్టబద్ధంగా తమ నామినేషన్లను దాఖలు చేయాలని.. పార్టీ శ్రేణులు అందరూ అభ్యర్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానిక నాయకులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, నామినేషన్ల ప్రక్రియ అంతా సజావుగా, శాంతియుతంగా ముగిసేలా చూడాలన్నారు. ప్రజాబలంతో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.



పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందాం... విధుల్లో పునరంకితమవ్వుదాం










-అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి ఐపీఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ సంయుక్త పిలుపు

-జిల్లా ప్రశాంతత, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులులి

-జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

-లిస్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన అధికారులు

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి ఐపీఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండి ఐజిపి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు.

-అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి ఐపీఎస్ ప్రసంగం :

విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నాం. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24ఇ7 శ్రమిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా పోలీసులు మరీ బ్యుజీ అయ్యారు. ఈ ఒకటిన్నర నెల కాలం పోలీసులకు సవాళ్లతో కూడిన విధులుంటాయి. ఎలాంటి కష్టతర పరిస్థితుల్లోనైనా పోలీసులు కచ్చితంగా శ్రమించి అంకితభావంతో పని చేస్తారని ఆశిస్తున్నాను. పోలీసు అమరుల కుటుంబాలకు పోలీసుశాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ప్రసంగం

1959 సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞావకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న విషయం మీకు వివరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము.

ఈ వారోత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ 21 ప్రారంభించి అక్టోబర్ 31 వరకు జరుపుకుంటాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తు...పోలీసు నిబద్ధత, కార్యధీక్షత పట్ల చైతన్యం చేస్తూ... పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము. ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతుంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర చాలా కీలకమైనది. శాంతి భద్రతలు పరిరక్షించడం తో పాటు తీవ్రవాదం, ఉగ్రవాదం, మత ఛందస్సవాదులు, అసాంఘిక శక్తుల నుండి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలను త్యాగం చేస్తూనే ఉన్నారు. ప్రతి పోలీసు మన దేశానికి వెన్నెముక లాంటి వాడు. దేశ అంతర్గత శత్రువు, బహిరంగ శత్రువులు నుండి సామాన్య మానవులను కాపాడటంలో త్యాగాలకు సైతం సిద్దం అవుతున్నారు. ప్రతి మనిషి తను వుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ప్రతి కదలికలో అతనిని కాపాడుటకు పోలీసులు చేయు కృషి, త్యాగం స్పష్టంగా కనబడుతుంది. చిన్న చిన్న సమస్యల నుండి ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసు సేవలు తప్పనిసరి అవుతోంది. ఇవ్వుడు ఎక్కడ చూసినా... అనగా బహిరంగ సభ కానీ, పరీక్షలు కానీ, ఎన్నికలు కానీ, ఏ ఇతర ర్యాలీలు తదితర సందర్భాలలో పోలీసుల సహకారం లేకుండా సాఫీగా నిర్వహించడం అసాధ్యంగా మారుతుంది. ఏ దేశమైనా, రాష్ట్రమైన ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అభివృద్ధి జరగాలంటే సమాజం ప్రశాంతంగా ఉండాలి. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే పోలీసు సేవలు తప్పనిసరి ఉండాలి. అందుకే పోలీసులు కూడా సమాజంలో భాగమని అందరూ భావించాలి. అంతేకాకుండా ప్రజలు కూడా పోలీసులకు సహకారాలు అందించాలి. చట్టవ్యతిరేక, అసాంఘిక, అరాచక శక్తులు నుండి మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే తపనిసరిగా పోలీసులకు సహకరించాలి.

-వీంతో పాటు రక్తదానం, తదితర సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాము.

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆర్థిక, మానసిక పరిస్థితులను తెలుసుకుని పోలీసుశాఖ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయనున్నాము. ఇవే కాకుండా సాధారణ విధులలో భాగంగా జిల్లా ప్రజల ప్రశాంత జీవనం, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుంది. జిల్లా యంత్రాంగంతో కలిసి అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటూ ముందుకెళ్తున్నాము. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నము. రోడ్డు భద్రతపై అవగాహన తీసుకొస్తున్నాము. మహిళల భద్రతను కీలకంగా భావించి ఆదిశగా పని చేస్తున్నాము. మహిళలపై జరిగే నేరాల కట్టడికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాము. మహిళా పోలీసు సిబ్బంది ద్వారా బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాము. ఆపరేషన్ నైట్ సేఫ్టీ, శక్తి యాప్ లతో సేవలందిస్తున్నాము. మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకున్నాము. గాజా, గా వర్గాల సమస్యల పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యాక్షన్ కట్టడి, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడుకట్టకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాము. సాంకేతిక పరిజ్ఞానం జోడించి సీసీ కెమెరాల ఏర్పాటు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ఞఅశ్రీ 100 , సైబర్ సెల్ , తదితరాలతో ప్రజలకు సేవలందిస్తున్నాము. ఈ నేపథ్యంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు తెలిపేది ఒక్కటే..... పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా భావించండి. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము. మా పై విశ్వాసం పెంచుకోండి. ప్రజా సేవయే మా పరమావధిగా, ప్రజలు ప్రశాంత జీవనం గడపటం మా సంకల్పం. ప్రజలందరూ ఏదైనా పండుగలు లేదా ఇతర శుభకార్యాక్రమాలు తమ కుటుంబ సభ్యులతో జరుపుకుంటుశేటే పోలిసులు మాత్రం తమ కుటుంబాలకు దూరంగా ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల కోసం విధులు నిర్వహిస్తున్నారు. అహర్నిశలు కష్టపడుతున్నారు. కష్టాలలో ప్రజల వెంట ఉండి ఈ పోలీసు ఉద్యోగాన్ని మేము వరంగా భావిస్తున్నాము. దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైనవి. దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి అన్ని పోలీసు విభాగాలకు సంబంధించిన 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రంలో కూడా ఒకరు ఉన్నారు. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో చనిపోయిన 12 మందిలో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు ఉన్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని కోరుతున్నాము. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదాం...

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఐఏఎస్ ప్రసంగం :

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తి చేశాం. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు చేస్తున్న పోలీసు కుటుంబాల శ్రేయస్సు ముఖ్యం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు సేవలు కీలకం. పోలీసులు, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేసి రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలి. పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎల్లవేళలా అండగా ఉంటాం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ...ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం.. లిలి అనంతపురం రేంజ్ ఐజిపి, జిల్లా ఎస్పీలు మరియు ప్రముఖులు, అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

-అమర పోలీసులకు పేరు పేరునా నివాళులు.

శ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రం లో ఒకరు ఉన్నారు. జిల్లాలో కూడా అనారోగ్యం, సహజ మరణం, తదితర కారణాలతో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పించారు. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదామని ఐజిపి, ఎస్పీలు పిలుపునిచ్చారు.

-పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.. అధైర్యవడకండి

పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని ఐ.జి.పి, ఎస్పీలు పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా .... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని ఐజిపి, ఎస్పీలు తెలియజేశారు. అనంతరం...గత ఏడాది సహజ మరణం పొందిన 10 మంది పోలీసు కుటుంబాలకు హోంగార్డుల కుటుంబాలకు మరియు విధి నిర్వహణలో అనువులు బాసిన కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.50 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు. లిలి ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సుయేష్ కుమార్ ఐఏఎస్,అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం(పరిపాలన), ఇలియాస్ బాషా (ఏ.ఆర్), అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ శ్రీ అశ్విన్ మణిదీప్, అనంతపురం డీఎస్పీ పి.కరుణాకరరావు, డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్ , సి.ఐ లు క్రాంతి కుమార్ , వలీ బాషా, మురళీకృష్ణ, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, జిల్లి పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , డిపిఓ బి సూపరింటెండెంట్ ప్రసాద్ , పోలీసు అమరవీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్, అనంతపురం రూరల్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం రూరల్ ఎంపీడీవో కార్యాలయం, జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఖూ గారు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా కేంద్రాల వద్ద కల్పించిన పోలీసు బందోబస్తు మరియు డ్రోన్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. నామినేషన్లు దాఖలు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా పూర్తయ్యేలా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.

జిల్లా వ్యాప్తంగా... నామినేషన్ల ఘట్టంలో సిసికెమేరాలు, డ్రోన్లతో నిఘా'



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం.. 'కమాండ్ కంట్రోల్' నుంచే జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వర్యవేక్షణలి డ్రోన్లు, సీసీ కెమెరాల నిఘా నీడలో నామినేషన్ కేంద్రాలు, పరిసరాలు క్షేత్ర స్థాయి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు ఎస్పీ ఆదేశాలు.. అణువణువూ కట్టుదిట్టంలి జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తొలి సమర ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కేంద్రంగా లిజిల్లా ఎస్పీ లి స్వయంగా రంగంలోకి దిగి నామినేషన్ల భద్రతా సరళిని క్షణక్షణం పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ రూమ్లోని స్క్రీన్ల ద్వారా ఆయా కేంద్రాల వద్ద ఉన్న తాజా పరిస్థితులను మరియు సమస్యాత్మక ప్రాంతాలలోని పరిస్థితులను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల నియమ నిబంధనలు తుచ తప్పకుండా అమలు పరచడం, గుమిగూడే జనాలను అదుపు చేయడం, వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడం, నిబంధనలు దాటే వారిపై నిఘా పెట్టడంపై క్షేత్రస్థాయిలోని అధికారులకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు వైర్లెస్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలపై కీలక చర్చలు జరిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




అనంతపురం సమగ్ర అభివృద్ధే ఎన్డీఏ కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్









-అనంతపురం నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నమ్మిగా కృషి చేస్తాం.. కూటమి నాయకులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం నగర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్డీఏ ఎన్నికల కార్యాలయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, బిజెపి, జనసేన పార్టీల అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, టీసీ వరుణ్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావు రామచంద్ర రెడ్డి కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి భాగస్వామ్య పక్షాలన్నీ సమన్వయంతో, సమష్టి కృషితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. నగరంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పారదర్శక పాలన అందించడం తమ ప్రధాన ప్రాధాన్యతలని స్పష్టం చేశారు. అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, అన్ని రంగాల్లో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతపురం నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ భేటీ అయ్యారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించిన వలు కీలక అంశాలపై ఇరువురు నాయకులు చర్చించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలు, నగరంలో కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా పుణ్యతిథి, సత్యసాయి బాబా అవతరణ వేడుకలు

-ఈ సంవత్సరము విజయదశమి పండుగ ఎంతో విశేషమైనది

-విజయదశమి పండుగ నాడు షిరిడి సాయిబాబా వారి పుణ్యతిథికాగా, రవితేజ అక్టోబర్ 20 తేదీ భగవాన్ సత్య సాయి బాబా వారి అవతరణ దినం











అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

ఈ రెండు విశేషమైన పండుగలు ఒకేరోజు రావడం మరింత విశేషం. ిరిడి సాయిబాబా 108వ పుణ్య తిథి పురస్కరించుకొని శిరిడి సాయి దేవాలయంలో 108 దీపాల వెలిగించి సచ్చరిత్ర పారాయణం జరిగింది. అదేవిధంగాఅనంతపురం జిల్లాకు ప్రపంచ పటంలో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపుచేసినటువంటి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా అవతార వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టమని వారి కి సమకాలీకులుగా ఉంటూ వారి దర్శనం భాగ్యం మనందరి అదృష్టమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు ఈ దినం స్వామివారి అవతార ప్రకటన వేడుకలు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1960 సంవత్సరం అక్టోబర్ 20 తేదీన ఉరవకొండ వట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తన అవతార ప్రకటన చేశారనిఅనంతరం అక్కడి నుండి వెళ్లి పుట్టవర్తి కేంద్రంగా ఎన్నో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టవర్తికి అంతర్జాతీయ స్థాయిని తీసుకొచ్చారని వారి మార్గంలోని వారి స్ఫూర్తిగా చేస్తూ ఈరోజు కోట్లాదిమంది సాయి భక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో స్థానికంగా కూడా కొంత సేవా భాగ్యం కలిగిందని అది తన నా పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర, కార్యక్రమం దాత మధుసూదన్ రావు పనింద్ర తదితరులు పాల్గొన్నారు .

మహిళా హెల్త్ వర్కర్ కోర్సు దరఖాస్తు గడువు పెంపు

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

మల్టీపర్పస్ మహిళా హెల్త్ వర్కర్ కోర్సు (ఎంపీహెచ్డబ్ల్యూ) కోర్సు శిక్షణ పొందేందుకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాటానికి గడువు పొడిగించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల ఈ కోర్సు చేసేందుకు వయోపరిమితితో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ ఏ బ్రాంచ్ అయినప్పటికీ ఉత్తీర్ణత పొందిన వారు అర్హులని పేర్కొన్నారు. http://cfw.ap.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని భర్తీచేసి అక్టోబర్ 31 లోగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు. సెలెక్షన్ జాబితా 15.11.2026 వ తేదీన ప్రదర్శించడం జరుగుతుందని శిక్షణా కోర్సు కు ఎంపిక అయిన అభ్యర్థులకు 21.11.2026 వ తేదీన తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

రాప్తాడులో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

-ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి..

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 21 :


స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జెడ్పిటిసి / ఎంపిటిసి ఎన్నికలు – 2026 కు సంబంధించి రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన, నోటీస్ బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సమస్యలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమయానికి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఎప్పటికప్పుడు నమోదు చేయించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి భద్రత సమస్యలు రాకుండా చూడాలన్నారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆర్ఓ, పోలీసులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎడిఏ మరియు ఎన్నికల అధికారి రవి, తహసీల్దార్ చెన్నెకేశవులు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

శిక్షణలో నేర్చుకునే ప్రతి అంశం విధి నిర్వహణలో వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

-రెవెన్యూ భవన్‌లో శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్, 21:



రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తొలి విడత శిక్షణా సమయాన్ని అధికారికంగా ప్రారంభించి, శిక్షణలో పాల్గొంటున్న ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు...

శిక్షణలో నేర్చుకునే ప్రతి అంశం విధి నిర్వహణలో, ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.మొదటి బ్యాచ్ కింద మొత్తం 305 మంది సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమంలో భాగస్వాములయ్యారని, ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శిక్షణలోని సాంకేతిక, వరిపాలనా అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు మరియు రెవెన్యూ సేవలను ప్రజల గుమ్మం వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో శిక్షణ పొందిన సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి







-ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

-పేషెంట్లకు మెడిసిన్ సమస్య రాకుండా చూడాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఎక్కువమంది వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు పేదవాళ్లు ఉంటారని, ఎమర్జెన్సీ కేసులు వస్తే మానవత్వంతో వారికి మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. డస్ట్ బిన్ లలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేసి శుభ్రపరచాలన్నారు. పేషంట్లకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఆర్వో ప్లాంట్స్ కండిషన్ గా ఉండేటట్లు చూడాలన్నారు. పేషెంట్లకు మందుల సమస్యల తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన మందుల వివరాలన్నీ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి 24 గంటలు పని చేసేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 2 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ సమస్య లేకుండా అవసరమైన చోటల్లా తప్పకుండా సెక్యూరిటీ ఉండేటట్లు చూడాలన్నారు. ముఖ్యంగా మార్చురీ నందు సెక్యూరిటీ ఉండేటట్లు చూడాలన్నారు. సీసీటీవీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా చూడాలన్నారు. ఆపరేషన్ థియేటర్ నందు లైటింగ్ మరియు ఏసీ సమస్య తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంటు లేని సమయంలో జనరేటర్ పని చేసే విధంగా చూడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గత మీటింగ్ కు సంబంధించి అజెండాతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మరియు డివ్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిజిహెచ్ సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

జిల్లా పరిషత్ లో జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం..

-నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

-జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది..

-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 21 :





స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలో జిల్లా ప్రజా పరిషత్ లో జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ ఈరోజు బుధవారం నుంచి ప్రారంభం కాగా, నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిలోని ఆయా డివిజన్ లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి ఎన్నికల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ మరియు రూరల్ లోకల్ బాడీ ఎన్నికల్లో భాగంగా, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గత 3 నుండి 4 రోజుల్లో పూర్తిగా ముగిసిందని, దీనికి సంబంధించిన స్ట్రూటిని (పరిశీలన) కూడా గత రెండు రోజుల క్రితమే విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈరోజు మున్సిపాలిటీలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఉపసంహరణలు ముగిసిన తర్వాత, బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ఆధారంగా చేసుకుని ఈరోజు నుంచే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కార్యకలాపాలు ప్రారంభించబడతాయన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందన్నారు. జిల్లాలో మొదటిసారిగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ (పిఓ) మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపిఓ)లకు ఈరోజు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. సుమారు 1,900 మందికి జిల్లా కేంద్రంలోని హెడ్‌క్వార్టర్స్‌లో మొదటి విడత శిక్షణ ఇవ్వడం జరిగిందని, రెండో విడత శిక్షణను మరో మూడు నాలుగు రోజుల తర్వాత, 25వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు తదువరి జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి కూడా నోటిఫికేషన్ వెలువడిందని, నేటి నుంచి ఆయా నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం అయిందని, జిల్లా పరిషత్‌లో జడ్పిటిసి నామినేషన్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. నామినేషన్ల ప్రత్యేక కోసం కట్టుదిట్టమైన నిఘా మరియు భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఎంపీడీవో ఆధ్వర్యంలో 4 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వెండర్ ద్వారా మరో 3 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ మరియు స్టేట్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించడం జరిగిందన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఫిర్యాదులకు సంబంధించి తాడిపత్రి నుంచి వచ్చిన ఒక ఫిర్యాదుపై రిటర్నింగ్ అధికారి వద్ద నివేదిక కోరడం జరిగిందని, నిజంగా ఎవరైనా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటే, స్థానిక పోలీసుల ద్వారా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. స్ట్రూటిని సమయంలో ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారులు తగిన నిర్ణయం తీసుకుంటారన్నారు. అంతకుముందు జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా పరిషత్ లో జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, భద్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఈనెల 23న ప్రతిష్టాత్మకంగా CII PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్..

-పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి, రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చేలా రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ..

-జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో చకచకా కొనసాగుతున్న ఏర్పాట్లు..

-ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్న జిల్లా యంత్రాంగం

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 21 :

ఈనెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి పచ్చేలా.. రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చేలా రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఉన్న ఎన్టీఆర్ ఆడిటోరియంలో రీజనల్ కాన్ఫరెన్స్ కోసం చకచకా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

-రీజనల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ :

అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 26 వరకు రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహిస్తున్నారు. ముందుగా విశాఖపట్నంలో అక్టోబర్ 7న ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ -- ఫిన్ టెక్, సెమికండక్టర్స్, జీసీసీ, ఫార్మా, మెడ్ టెక్ ఫోకస్‌గా కాన్ఫరెన్స్ నిర్వహించగా, అక్టోబర్ 12న కాకినాడలో మారిటైమ్, షిప్ బిల్డింగ్, కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రయార్టీ ఇవ్వడం జరిగింది. అక్టోబర్ 16న గుంటూరులో గవర్నెన్స్, క్యాపిటల్ సిటీ డెవలప్మెంట్, అర్బన్ ఇన్ఫ్రా, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పైన ఈ కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 23వ తేదీన అనంతపురంలో ఏరోస్పేస్, డెఫెన్స్, ఆటోమోటివ్, నేచురల్ ఫార్మింగ్, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, రిన్యువబుల్ ఎనర్జీ రంగాలపై దృష్టి సారించి రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. వచ్చే అక్టోబర్ 26న తిరుపతిలో టూరిజం, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, సెమి కండక్టర్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, స్పేస్, ఫుట్ వేర్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రీజనల్ కాన్ఫరెన్సులు జరగున్నాయి. రీజనల్ కాన్ఫరెన్స్‌లోనే ఎంవోయూలు చేసుకునేలా ఈసారి మార్పులు చేశారు... ప్రధానమైన కొన్ని ప్రాజెక్టుల ఎంవోయూలు సమ్మిట్‌లో చేసుకోవాలని... వివిధ అంశాలపై చర్చలకు ప్రాధాన్యతనిచ్చేలా సదస్సు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.

-రీజనల్ కాన్ఫరెన్స్ ఎజెండా..:

రీజనల్ కాన్ఫరెన్స్ లో పెట్టుబడిదారులు, వారి ప్రతినిధులు, విధాన రూపకర్తలు పాల్గొననుండగా, ప్రధానంగా ఏరోస్పేస్ ఁ డిఫెన్స్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక శక్తి వంటి కీలక రంగాలపై చర్చించనున్నారు. ఈనెల 23వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఏపీ షోకేస్ ఁ ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్ ఏపీ పెవిలియన్ ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్., టెక్నాలజీ షోకేస్ ప్రొడక్ట్ షోకేస్ నిర్వహిస్తారు. ఉదయం 11:15 గంటలకు ప్రారంభోత్సవం, స్వాగత ప్రసంగం ఁ ప్రారంభ సమావేశం, మధ్యాహ్నం 12:30 గంటలకు వీఖ సంతకాలు.. పెట్టుబడి భాగస్వామ్యాలను అధికారికం చేయడం, మధ్యాహ్నం 01:00 గంటలకు ప్రారంభోత్సవాలు ఁ పునాదులు, కీలక ప్రాజెక్ట్ ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయి. మధ్యాహ్నం 01:30 గంటలకు లంచ్ ఁ నెట్‌వర్కింగ్, పెట్టుబడి భాగస్వామ్యాలను అధికారికం చేయడం కార్యక్రమం నిర్వహిస్తారు. రీజనల్ కాన్ఫరెన్స్ ను సజావుగా నిర్వహించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే పలుమార్లు జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, అతిథి గృహంలో ఏర్పాట్లను వరిశీలించి వలు సూచనలు జారీ చేశారు. జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో చకచకా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.



శ్రీ సత్య సాయి జిల్లాలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ,జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా జడ్జ్

-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుంచి 31 వరకు కొనసాగుతాయి

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 21:

దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయ (ఎస్పీ ఆఫీస్) ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వార్, హిందూపురం అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు, పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పస్పల హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు, త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ,జిల్లా జాయింట్ కలెక్టర్, హిందూపురం అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ముందుగా పరేడ్ కమాండర్ ఉమామహేశ్వర్ రెడ్డి గౌరవ వందనం సమర్పించి పరేడ్ ను నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, జడ్జ్ లు, జిల్లా ఎస్పీ, మరియు జిల్లా అదనపు ఎస్పీ పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని రక్షిస్తే, అంతర్గతంగా పోలీసులు శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని అన్నారు.పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలు తమ కుటుంబాలతో







ఆనందంగా గడుపుతున్న సమయంలోనూ పోలీసులు ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ నియంత్రణ, మహిళల భద్రతకు సంబంధించిన అంశాల్లో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎంతో తగ్గుదల నమోదైందని తెలిపారు. పోలీసుల సమర్థవంతమైన చర్యలు, నిరంతర కృషి వల్లే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొంటూ జిల్లా ఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

- జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా దళాలతో జరిగిన ఘర్షణలో 10 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణం పొందారని గుర్తుచేశారు. వారి త్యాగాలకు నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు అంకితభావంతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా సహాయం అందించడంతో పాటు, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలకు తెలియజేసేందుకు అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ అంకిత సురానా, ఆర్డీఓ సువర్ణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి డీఎస



బలిజ సంఘం నాయకులను కలిసిన వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి లు బుధవారం బలిజ సంఘం ప్రముఖ నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు. రమేష్ గౌడ్ కలిసిన వారు కాపు జేఏసీ జిల్లా కన్వీనర్, మాజీ టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు వెంకటేశులు, రాయలసీమ బలిజ మహాసంఘం గౌరవ అధ్యక్షుడు బళ్లారి వెంకటరాముడు, అమర్నాథ్, మాజీ కార్పొరేటర్ కోనేటి సాయిప్రసాద్, బండి శ్రీకాంత్, ఆలూరు సురేష్, కూడేరు ధనుంజయ తదితర బలిజ సోదరులు ఉన్నారు. వైసీపీ అభ్యర్థి రమేష్ గౌడ్ విజయం కోసం బలిజ సంఘం నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేయాలని వారు అభ్యర్థించారు.





కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. అవినీతికి అనుమతిచ్చినట్లే !

-మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

-మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో కలిసి వైసీపీ నేతల ప్రెస్‌మీట్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :



అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. ప్రజలు అవినీతికి అనుమతిచ్చినట్లేనని వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. బుధవారం వైఎసఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానంతోపాటు 60 డివిజన్లలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మరో రెండు డివిజన్లలో సీపీఐ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరినీ ఆశీర్వదించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు పెట్రేగిపోయాయన్నారు. 2019 నుంచి 2024 వరకు జిల్లా కేంద్రమైన అనంతపురం నగరం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేదని తెలిపారు. ఈ రెండున్నరేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు అన్నీ సవ్యంగానే జరిగాయని, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత వైసీపీ అభ్యర్థులకు బెదిరింపులు మొదలయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. దాడులు చేస్తామని, కేసులు నమోదు చేయిస్తామని మధ్యవర్తుల ద్వారా కూడా బెదిరింపులకు దిగుతున్నారన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తెస్తే.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు హామీనిచ్చారని గుర్తు చేశారు. అప్పట్లోనే చంద్రబాబు అధికారంలోకి వస్తే.. చంద్రముఖి నిద్రలేపినట్లేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, ఈ విషయం రెండున్నరేళ్లలోనే ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టి, ప్రచార ఆర్భాటానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా.. అనేకచోట్ల దాడులు, దౌర్జన్యాలు చేశారని, ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 19 చోట్ల నామినేషన్ల స్వీకరణకు సమయం ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి చెంపదెబ్బ వంటిదని తెలిపారు. అనంతపురం అభివృద్ధి చెందాలంటే యువకుడైన రమేష్ గౌడ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కార్పొరేటర్ అభ్యర్థులుగా తమ పార్టీ ఎక్కువ శాతం యువతకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.

-ఐక్యమత్యంగా అనంత కార్పొరేషన్‌ను గెలుచుకుంటాం

పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ఎక్కడికక్కడ పోలీసులు అధికార పార్టీ నాయకులకు సహకరించారని తెలిపారు. ఈ ప్రభుత్వ అరాచక విధానాలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పుడు ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించారో వారందరినీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయస్థానం ముందు నిలబెడతామన్నారు. వైసీపీ నేతలు అందరూ ఐక్యంగా, కలిసిమెలిసి అనంతపురం నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తోపాటు 62 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

-బెదిరింపుల రికార్డులున్నాయి..

ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో నామినేషన్ల పర్వంలో కూటమి ప్రభుత్వం దాష్టీకంగా ప్రవర్తించిందన్నారు. పోలీసులను ముందుపెట్టి నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గుత్తి మునిసిపాలిటీలో కూడా నామినేషన్లు వేయకుండా అరాచకం సృష్టించారన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మండలస్థాయిలో నాయకులను బెదిరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన రికార్డులను తాము అధికారులకు అందజేస్తామన్నారు. ఎన్నికల కమీషన్ దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ప్రజలు ఈ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

-"మన అనంతపురంను మనం కాపాడుకుందాం.."

వైసీపీ నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో 2014 నుంచి 2019 వరకు మడుముక్కలాటలా పాలన సాగిందన్నారు. అభివృద్ధికి ప్రజలను దూరం చేశారని దుయ్యబట్టారు. 2019 నుంచి 2014 వరకు ప్రతి గుమ్మం వద్దకు సంక్షేమ పథకాలను తీసుకెళ్లామని తెలిపారు. అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో 50 డివిజన్లలో 1200 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి డివిజన్‌లోనూ మౌలిక సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు. వరదలు, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో అనంత వెంకటరామిరెడ్డితోపాటు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలిచారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గడిచిన రెండున్నరేళ్లలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తోపుడుబండి వ్యాపారి నుంచి పెద్ద వ్యాపారి వరకు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నగర ప్రజలకు ప్రశాంతత కరువైందని చెప్పారు. "మన అనంతపురంను మనం కాపాడుకుందాం.." అనే నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందన్నారు. రెండున్నరేళ్లపాటు జరిగిన అన్యాయాలకు గుణపాఠంగా కూటమి అభ్యర్థికి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. తాము ప్రజల వక్షంలోనే ఉన్నామని, కార్పొరేషన్ ఎన్నికల్లో తనతోపాటు కార్పొరేటర్ అభ్యర్థులకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. నగరంలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

-రమేష్ గౌడ్‌ను గెలిపించండి :

వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖరరెడ్డి, మహాలక్ష్మీ శ్రీనివాస్, మహ్మద్ వసీం, నదీం అహ్మద్, వైటీ శివారెడ్డి, కోగటం విజయభాస్కరరెడ్డి, మీసాల రంగన్న, కాగజ్‌ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ.. సౌమ్యుడు, మృదుస్వభావి అయిన రమేష్ గౌడ్‌ను అనంతపురం మేయర్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తప్పకుండా కార్పొరేషన్‌లో మేజార్టీ స్థానాలతోపాటు కార్పొరేటర్ల సీట్లను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులంతా కలిసికట్టుగా ప్రచారం నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అనంతపురం కార్పొరేషన్‌ను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. కూటమి నాయకుల బెదిరింపులు, దౌర్జన్యాలకు ఎవరూ భయపడద్దని తెలిపారు. అనంతపురం నగరాన్ని అందరం కలిసికట్టుగా ప్రశాంతంగా ఉంచుకుందామని పేర్కొన్నారు.

క్రీడా రంగంలో ఇన్ని సమస్యలా

-శాప్... కోచ్ లను నియమించకపోవడంలో నిర్లక్ష్యం ఏమిటి?

-వీటీసీలో జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తా

-వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :



అనంతపురం అనంతపురం నగరంలో క్రీడాభివృద్ధి పూర్తిగా మందగించిందని వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఆరోపించారు... నగరంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియం ను సందర్శించి క్రీడాకారులు, వాకర్స్ ను కలిసి వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్నారు... మొదట వాలీబాల్ కోర్టు వద్దకు వచ్చిన ఆయనకు క్రీడాకారులు తమ సమస్యలను విన్నవించారు... దాదాపు రెండేళ్లుగా వాలీబాల్ కు కోచ్ లేడని, ఉన్న కోచ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళాడని, దీంతో వాలీబాల్ శిక్షణ ఇచ్చేవారు కరువయ్యారని క్రీడాకారులు వాపోయారు.. త్వరలోనే తన సొంత ఖర్చుతో నైనా సీనియర్ క్రీడాకారుడిని కోచింగ్ ఇవ్వడానికి నియమిస్తానని క్రీడాకారులకు హామీ ఇచ్చారు.. అలాగే ఫ్లడ్ లైట్ వైర్ కనెక్షన్ ను అధికారులు తొలగించినట్లు తన దృష్టికి వచ్చిందని, దాని పరిష్కారం కోసం కూడా సంబంధిత అధికారితో మాట్లాడుతానన్నారు... ఆ తర్వాత అథ్లెటిక్స్ క్రీడాకారుల వద్దకు వచ్చి వారితో ముచ్చటించారు... అథ్లెటిక్ కోచ్ ను ఇన్చార్జి డిఎస్డివో గా నియమించడం వల్ల, కోచింగ్ దూరమయ్యామని వారు వివరించారు... ఏమిటి గందరగోళం, క్రీడాకారుల పట్ల ఏమిటి నిర్లక్ష్యం అంటూ రమేష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు... క్రీడాకారులకు పిటిసి లో ఒక జిమ్ ఏర్పాటు చేస్తానని క్రీడాకారులకు హామీ ఇచ్చారు... ఆ తర్వాత వాకర్స్ తో నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు... ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా 48 గంటల్లో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఎన్నికల హామీ మేర అభ్యర్థి రమేష్ గౌడ్ ఇచ్చారు... రమేష్ గౌడ్ వెంట సీనియర్ వాకర్ సుధాకర్ , వైకాపా నాయకులు వవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో మమేకం.. నగరాభివృద్ధికి భరోసా!

-వీటిసిలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ గౌడ్‌లి

-అన్ని వర్గాల ప్రజల సమస్యలతో పాటు పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడిలి












అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం నగర ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ గౌడ్. బుధవారం ఉదయం పిటిసిలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసిన ఆయన.. వారితో ఆప్యాయంగా మాట్లాడి ఓట్లు అభ్యర్థించారు. కేవలం పరిచయాలకే పరిమితం కాకుండా నగరాభివృద్ధిపై తన ఆలోచనలను వారితో పంచుకున్నారు. ఉదయపు నడకకు వచ్చిన వారిని ఒక్కొక్కరినీ పలకరిస్తూ, నగరంలో నెలకొన్న సమస్యలపై తనకున్న అవగాహనను వివరించే ప్రయత్నం చేశారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

-ఆప్యాయ పలకరింపు.. అభివృద్ధిపై చర్చ!


రాజకీయాలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగించే వ్యక్తిగా తనను తాను పరిచయం చేసుకుంటూ రమేష్ గౌడ్ వాకర్స్‌తో మమేకమయ్యారు. నగరాభివృద్ధికి సంబంధించిన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు , వారి అభిప్రాయాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆయనతో ఆప్యాయంగా సంభాషించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, వ్యాపారులు సహా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులతో రమేష్ గౌడ్ మమేకమవుతూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరాభివృద్ధి, శ్రీప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలే తన ప్రాధాన్యాలని వివరించారు., నగరాభివృద్ధిపై తన ప్రణాళికలను వివరించడం లక్ష్యంగా రమేష్ గౌడ్ చేపట్టిన ఈ మార్నింగ్ వాకర్స్ సంప్రదింపు కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది.


వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు 49వ డివిజన్ ముస్లిం మైనార్టీ నాయకుల మద్దతు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

వైసీపీ మేయర్ అభ్యర్థి శ్రీ రమేష్ గౌడ్‌కు 49వ డివిజన్ ముస్లిం మైనార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. "బేటా.. మా ఓటు నీకే వేస్తాం" అంటూ అభ్యర్థికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సి.రమేష్ మాట్లాడుతూ.. తాను మేయర్‌గా గెలిస్తే నగర ప్రజలకు అందుబాటులో ఉంటానని, అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి మోసపోవద్దని ముస్లిం మైనార్టీ నాయకులకు తెలియజేశారు. 9వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఆరిఫా నేతృత్వంలో కలందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, మాజీ వోక్స్ బోర్డ్ చైర్మన్ కాగజ్ గర్ రిజ్వాన్, శమ్ము, మాభాష, శోకత్, గౌస్, తదితర ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. వీరు రమేష్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని, డివిజన్ ప్రజలకు వైసీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీ నాయకులు రమేష్ గౌడ్ నాయకత్వంపై నమ్మకం వ్యక్తం చేస్తూ, నగర అభివృద్ధికి అతను కట్టుబడి పనిచేస్తారని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు, స్థానికులు అభ్యర్థికి ఉత్సాహభరితమైన స్పందన తెలిపారు.





రమేష్ గౌడ్‌ను కలిసిన నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 21 :

అనంతపురం నగరపాలక సంస్థ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌ను వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేయర్ పదవి గెలుపు కోసం పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సి. రమేష్ గౌడ్ కు అనుభవం, నాయకత్వ సమర్థత, ప్రజల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, ప్రజా సేవల మెరుగుదల కోసం రమేష్ గౌడ్ ప్రతిపాదనలు అమలు చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు, తామంతా సి.రమేష్ గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. వారు వార్డు స్థాయిలో ప్రచారం నిర్వహించి, ఓటర్లకు పార్టీ అభ్యర్థి విశ్వసనీయత మరియు సేవా దృష్టి గురించి వివరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సి. రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని, నగరపాలక సంస్థ పరిధిలో సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710